నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 31 మే 2024 13పేజీలు






## రామగుండం బల్దియాలో 60 డివిజన్‌ల ఏర్పాటు నిజమేనా...?

- కొత్త డివిజన్‌ల ఏర్పాటుతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు
- కేవలం రిజర్వేషన్ ల మార్పు కోసమేనా?

**సూర్య-గోదావరిఖని:**
రామగుండం మున్సిపాలిటీ నగరపాలక సంస్థగా అప్ గ్రేడ్ అయ్యే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా కేవలం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే కార్పొరేషన్ హోదా లభించింది. వాస్తవంగా ఒక మునిసిపాలిటీ కార్పొరేషన్‌గా అప్ గ్రేడ్ కావాలంటే పది లక్షల జనాభా ఉండడంతో పాటు, రూ.10 కోట్లకు పైగా ఆదాయం వనరులు ఉండడం, 85 శాతానికి పైగా వ్యవసాయేతర భూమి కలిగి ఉండాలనే ఖచ్చితమైన నిబంధనలు ఉన్నప్పటికీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2010 లో రామగుండం మున్సిపాలిటీ ని నగరపాలక సంస్థగా (మిగతా 2లో)

## "సూర్య" కథనానికి స్పందన

సూర్య ఎఫెక్ట్

- రైతులకు అందుబాటులోకి పచ్చి రొట్ట ఎరువులు
- బ్లాక్ లో విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు.
- జిల్లా వ్యవసాయ అధికారిని బి. వాణి

2 లో..

సూర్య,రాయికల్



## పనులు పది కాలాలపాటు మన్నికగా ఉండాలి..

- సత్వరమే పనులు పూర్తి చేయాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనుల పరిశీలన

2 లో..

సూర్య, కరీంనగర్ ప్రతినిధి



## ప్రజా ప్రతినిధులు లేక రెండు దశాబ్దాలు

- అయినా మారని కాంగ్రెస్ నేతల తీరు

2 లో..

**సూర్య, జమ్మికుంట**
అధికార కాంగ్రెస్ పార్టీలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు కరడుగట్టిన కాంగ్రెస్ వాదులకు తీవ్ర అసంతృప్తిని కలుగజేస్తున్నాయి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా స్థానికంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే గెలవడంతో నిరుత్సాహ పడిన కాంగ్రెస్ వాదులకు ప్రస్తుతం పార్టీలో జరుగుతున్న అంతర్గత కుమ్ములా టలు మరింత బాధిస్తున్నాయి. కొద్దిమంది నాయకులు తమ స్వార్థం కోసం పార్టీలో విభేదాలు సృష్టిస్తున్నారని నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు మంచితనాన్ని ఆసరాగా చేసుకుని పార్టీలో ఒకరిపై ఒకరికి ఉన్న వర్గ విభేదాలు వ్యక్తిగత వైషమ్యాలను పార్టీకి రుద్దే ప్రయత్నం చేస్తున్నారని వారు భావిస్తున్నారు.

## రైతులకు అవసరమైన మేర విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

6 లో..

సూర్య, సెంటినరీ కాలనీ



## కొండగట్టులో వైభవంగా పెద్ద జయంతి ఉత్సవాలు..



- భద్రాచలం నుండి అంజన్నకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు..

2 లో..

సూర్య, మల్యాల



## గని ప్రమాదంలో కార్మికుడు దుర్మరణం

- మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన సింగరేణి సిఅండ్ఎండి బలరాం

2 లో..

సూర్య-గోదావరిఖని:





# రామగుండం బల్దియాలో 60 డివిజన్ ల ఏర్పాటు నిజమేనా.!?

(మొదటి పేజీ తరువాయి)

అప్ గ్రేడ్ చేసింది. ఆ సమయం వరకు కేవలం 34 వార్డులు ఉన్న రామగుండం మున్సిపాలిటీ, ఒక్కసారిగా 50 వార్డులతో నగరపాలక సంస్థగా రూపాంతరం చెందడంతోపాటు, మేయర్ పీఠం ఎస్సీ రిజర్వ్ అయ్యింది. ఇదిలా ఉండగా 2019 లో ప్రస్తుత నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మేయర్ గా ఎన్నికైన సమయంలో అప్పటి ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ఆ చట్టం ప్రకారం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఆయా మున్సిపాలిటీలకు ఉన్న రిజర్వేషన్ లు రెండు టర్మ్ ల పాటు కొనసాగుతుందని స్పష్టంగా పేర్కొంది. అయితే ఇప్పుడు కొత్తగా రామగుండంలో 60 డివిజన్ లో ఏర్పాటు అనే అంశం తెరపైకి రావడం, ప్రస్తుతం 50 ఉన్న డివిజన్ లు 60 డివిజన్ లు గా మారడంతో పాటు రిజర్వేషన్లు సైతం మారే అవకాశాలు ఉన్నాయి. వాస్తవంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒక డివిజన్ లో 5000 మంది ఓటర్లు ఉండాల్సి ఉండగా, ప్రస్తుత ఉన్న రామగుండం నగరపాలక సంస్థ జనాభా రెండు లక్షల ఇరవై తొమ్మిది వేలు మాత్రమే కావడంతో, 60 డివిజన్ లు ఏర్పడితే ఒక్కో డివిజన్ కు 3800 మంది ఓటర్లు మాత్రమే ఉంటారు. ఇది నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా 60 డివిజన్ లకు పెంచుకునే అవకాశం ఉంటుంది. కానీ ఈ 60 డివిజన్ లతో సామాన్య ప్రజలకు మాత్రం ఒరిగేది ఏమీ ఉండదు, పోనీ పరిపాలన సౌలభ్యం ఏమైనా ఉంటుందా అంటే అది కూడా ఉండదు. అలాంటప్పుడు 60 డివిజన్ ల ఏర్పాటు ఎందుకు అనే విషయాన్ని ప్రస్తావిస్తే, కేవలం ఇది రాజకీయ పార్టీల నాయకులకు మాత్రమే లాభం చేకూరే అంశం అనేది ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఇదిలా ఉండగా చుట్టుపక్కల ఉన్న కొన్ని గ్రామాలను విలీనం చేసి 60 డివిజన్ లుగా మార్చేందుకు సైతం ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో కొన్ని గ్రామాలను విలీనం చేసినప్పటికీ అక్కడి ప్రజలనుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో తాత్కాలికంగా ఉపసంహరించుకున్నప్పటికీ మళ్లీ ఆ గ్రామాలను విలీనం చేసే అవకాశాలు లేకపోలేదు. రామగుండం మేయర్ పీఠం ఈసారి ఏమైనా సరే బీసీలకు దక్కాలనే ఆలోచనలో కొంతమంది తమ సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. అవసరమైతే బీసీ మహిళ గా రిజర్వేషన్ ను మార్చి తీసుకవస్తామంటూ కొంతమంది నాయకులు బహిరంగంగా సవాళ్లు విసురుతున్నట్లు సమాచారం. ఈ విషయాలను పక్కన పెడితే రామగుండం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (రుడా) ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే ఏప్రిల్ 19న జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక లేఖ రావడం జరిగింది. రుడా ఏర్పాటుకు సంబంధించి అనుకూలమైన వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలంటూ ఆ లేఖలో పేర్కొన్నారు. 60 డివిజన్ ల ఏర్పాటు అనేది జరిగితే మేయర్ పీఠం బీసీలకు వెళ్లే అవకాశం ఉండగా తమకు మరో దక్కాల్సిన అవకాశాన్ని ఎగరేసుకు పోతే ఊరుకునేది లేదంటూ పలు దళిత సంఘాలు హెచ్చరిస్తుండడం కొసమెరుపు.

# ప్రజా ప్రతినిధులు లేక రెండు దశాబ్దాలు

**సూర్య జమ్మికుంట**

పాత కమలాపూర్ ప్రస్తుత హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు లేక రెండు దశాబ్దాలు అయింది దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో మాత్రమే గ్రామాలలో కేవలం 20 శాతం మంది మాత్రమే కాంగ్రెస్ సర్పంచులుగా ఎంపిటిసిలుగా గెలుపొందారు ఆయన హయాంలో మెజారిటీ సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీ జడ్పిటిసిలు మొత్తం టిడిపి పార్టీ వారే కొనసాగారు అనంతరం 2004లో తెలంగాణ ఉద్యమ హోరులో ఎమ్మెల్యేగా గెలుపొందిన ఈటెల రాజేందర్ తాను టిఆర్ఎస్ పార్టీలో ఉన్నంతవరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీలు జడ్పిటిసిలు అన్ని పదవులు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించుకొని నియోజకవర్గాన్ని టిఆర్ఎస్కు కంచుకోటగా మార్చుకున్నాడు వ్యక్తిగత పలుకుబడితో కొద్దిమంది మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 2004 -2014 సంవత్సరాలలో కూడా నియోజకవర్గంలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల హవా కొనసాగింది

**ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చడమే కాంగ్రెస్ పార్టీకి శాపమా**

నియోజకవర్గం లో ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మార్చడమే ఇక్కడ పార్టీ బలోపేతం కాకుండా శాపంలా మారింది ఎన్నికలకు నెలరోజుల ముందు అభ్యర్థులను ఖరారు చేయడం అతను ఓడిపోగానే తదుపరి ఎన్నికల్లో మరో అభ్యర్థిని ఎంపిక చేయడంతో కార్యకర్తలతో నాయకులతో అనుబంధం పెంచుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి లేకుండా పోయాడు మాదాడి రామచంద్రారెడ్డి నుండి మొదలు కాచాపూర్ వీరారెడ్డి ఆరుకాల వీరేశలింగం కేతిరి సుదర్శన్ రెడ్డి వకులాభరణం కృష్ణమోహన్రావు పరిపాటి రవీందర్ రెడ్డి పాడి కౌశిక్ రెడ్డి బలుమూరి వెంకట్ ప్రస్తుతం ఒడితెల ప్రణవ్ బాబు ఇలా ప్రతి ఎన్నికల్లో అభ్యర్థి మారుతుండడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వారి కష్టసుఖాలలో పాలుపంచుకునే దీటైన నియోజకవర్గస్థాయి నాయకుడు కరువయ్యాడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సాంప్రదాయ ఓటు బ్యాంకు కరుడుగట్టిన కాంగ్రెస్ అభిమానులు ఉన్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తప్ప ఎమ్మెల్యే అభ్యర్థి లేకుండా పోవడం అవసరమైన సమయంలో వారికి పార్టీ నుండి సహకారం లేకపోవడంతో ప్రజల్లో అంతర్గతంగా ఉన్న అభిమానం ఓట్లు గా మారడం లేదు

**పార్టీ పదవులు కాదు - ప్రజా ప్రాతినిధ్యం ముఖ్యం**

పార్టీ పదవుల తోనే సంతృప్తి పడుతూ నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ నాయకులకు రానున్న రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు సవాల్ గా మారనున్నాయి ప్రజా ప్రతినిధిగా గెలిచినప్పుడు మాత్రమే ప్రజలు రాజకీయాలలో నిజమైన నాయకునిగా గుర్తిస్తారు కాంగ్రెస్ పార్టీ తరపున గత రెండు దశాబ్దాలుగా ప్రజా ప్రతినిధులుగా పోటీ చేయడానికి కూడా చాలామంది నాయకులు వెనుకంజ వేశారు రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా హుజరాబాద్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం చాలామంది పోటీ పడతారు కానీ తమ గ్రామాల్లో సర్పంచులుగా మండలాల్లో జడ్పిటిసిలుగా పోటీ చేయడానికి మాత్రం దూరంగా ఉంటారు ప్రస్తుతం పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న నేపథ్యంలో రానున్న ఏడాదిలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులతో పాటు ఎంపీపీ జడ్పీటీసీలు హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో చైర్మన్ కౌన్సిలర్ పదవులకు పోటీ చేయడం గెలుపొందడం ముందున్న ప్రధాన లక్ష్యం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజాభిమానం కూడగట్టుకొని రానున్న ఎన్నికల్లో గెలవాల్సిన సమయంలో అధికార పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పార్టీని ప్రజల్లో చులకన చేస్తున్నాయి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వం పూనుకుని నాయకులను ఒక్కతాటిపై తీసుకొచ్చి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో మెజార్టీ స్థానాలను అధికార పార్టీ గెలుపొందేలా కార్యచరణ రూపొందించాలని కార్యకర్తల్లో స్ఫూర్తి నింపాలని కాంగ్రెస్ అభిమానులు కోరుకుంటున్నారు

# గని ప్రమాదంలో కార్మికుడు దుర్మరణం

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి సంస్థకు చెందిన ఇక్కడి జిడికె-11వ బొగ్గు గనిలో గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో జరిగిన ప్రమాదంలో ఎల్.హెచ్.డి ఆపరేటర్ దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళ్తే పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూర్ కు చెందిన ఇజ్జగిరి ప్రతాప్(58) ఇక్కడి 11వ బొగ్గు గనిలోని 40 వ లెవెల్ వద్ద ఎల్.హెచ్.డి యంత్రంపై విధులు నిర్వహిస్తున్నాడు. విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఎల్.హెచ్.డి వాహనం ప్రమాదవశాత్తు బోల్తాపడడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రతాప్ పొట్ట భాగం పై నుండి ఆ వాహనం వెళ్లడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతన్ని తోటీ కార్మికులు పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రమాదంలో కార్మికుడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పలు కార్మిక సంఘాల నాయకులు అధికారుల తీరు పట్ల మండిపడ్డారు. సర్వీస్ పూర్తయిన వాహనాలను నడిపిస్తూ యజమాన్యం కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందంటూ ఆరోపించారు. ప్రమాదానికి బాధ్యులైన గని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనల కార్యక్రమాలు చేపడుతామని నాయకులు యాజమాన్యాన్ని హెచ్చరించారు. మృతి చెందిన కార్మికుని కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న సింగరేణి సిఅండ్ఎండి బలరాం ఇక్కడి సింగరేణి ఏరియా ఆసుపత్రికి చేరుకుని మృతి చెందిన కార్మికుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు ను అధికారులను అడిగి తెలుసుకుని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను ఆయన హెచ్చరించారు. మృతి చెందిన కార్మికుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందని, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు.

## కొండగట్టులో వైభవంగా పెద్ద జయంతి ఉత్సవాలు..

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ అంజన్న స్వామి ఆలయంలో పెద్ద జయంతి మూడు రోజులపాటు నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం పెద్ద జయంతి ఉత్సవాలుఅంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి ఉదయం 8 గంటల నుంచి ఆలయఅర్చకులు వేదమంత్రోత్సవాల మధ్య యోగశాల ప్రవేశం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు..

**భద్రాచలం నుండి అంజన్నకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు ..**

పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామికి గురువారం భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ ఈవో రమాదేవి శ్రీఆంజనేయ స్వామికి తలంబ్రాలు పట్టు వస్త్రాలు తీసుకువచ్చారు. భద్రాచలం నుండి తీసుకువచ్చిన పట్టు వస్త్రాలు తలంబ్రాలను కొండగట్టు ఆలయ ఈవో చంద్రశేఖర్ సాంప్రదాయ పద్ధతిలో అంజన్నకు సమర్పించారు. పట్టు వస్త్రాలను తీసుకువచ్చే క్రమంలో ఆలయ పురోహితులు. అంజన్న సేవా సమితి మహిళలు కోలాటం నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో అంజయ్య సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ సునీల్ కుమార్ అర్చకులు జితేందర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## పనులు పది కాలాలపాటు మన్నికగా ఉండాలి..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు పది కాలాల పాటు మన్నికగా ఉండేలా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. దీంతోపాటు నాణ్యవంతంగా పనులు నిర్వహించాలని పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అల్గునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాకతీయ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంత వ్యయంతో పనులు చేపట్టారు.. ఏమేమి పనులు పూర్తి చేశారు.. ఇంకా ఏమి పనులు మిగిలి ఉన్నాయి.. ఎప్పుడు పూర్తి చేస్తారు.. అని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు. దీంతోపాటు పనులు నాణ్యవంతంగా ఉండేలా చూసుకోవాలని, సరిగా పనులు చెయ్యకపోతే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. పాఠశాలల్లో పాత ఫర్నిచర్, పాత పుస్తకాల లిస్టు తయారు చేయాలని డీఈఓ ను ఆదేశించారు. వాటిని స్థానికంగానే విక్రయించాలని, వచ్చే డబ్బులతో విద్యార్థులకు మంచి పోషకాహారంతో భోజనం అందించాలని సూచించారు. పనికి వచ్చే ఫర్నిచర్ ను మాత్రం మరమ్మత్తు చేయించి ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులన్నీ జూన్ 4వ తేదీలోగా పూర్తి కావాలని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎంపీ రికార్డులు సైతం ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల్లో ఎక్కడ జరగవద్దని, సత్వరమే పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఇందుకోసం స్పెషల్ ఆఫీసర్లు నిత్యం పనులను పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. తాగునీటి వసతి విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, లైట్లు టాయిలెట్స్ నిర్మాణంతోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులన్నింటినీ జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రావు, స్పెషల్ ఆఫీసర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తిమ్మాపూర్ తహసీల్దార్ కనకయ్య, ఈడబ్ల్యూ ఐడీసీ డీఈ నాగేశ్వర చారి, కాకతీయ కాలనీ పాఠశాల హెచ్ఎం షహనాజ్ ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

## "సూర్య" కథనానికి స్పందన.

**సూర్య,రాయికల్**

ఈనెల 30న "సూర్య" దినపత్రికలో ప్రచురితమైన "పచ్చిరొట్ట ఎరువుల కోసం రైతన్నల పడిగాపులు" విత్తనం విత్తే సీజన్ ముగుస్తున్న, రైతుల దరిచేరని విత్తనాలు, జిల్లాకు వచ్చింది జిలగులే, బ్లాక్ లో విత్తనాలు విక్రయిస్తూ దర్జాగా దండుకుంటున్న వ్యాపారులు"అనే శీర్షికన వార్త కథనం ప్రచురితమైంది.ఇట్టి కథనానికి జిల్లా వ్యవసాయ అధికారిని బి.వాణి స్పందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అందుబాటులోకి గురువారం నాటికి మొత్తం 10216 క్వింటాళ్ల పచ్చిరొట్ట ఎరువులైన జిలుగు,జనుము విత్తనాలు జిల్లా కార్యాలయానికి రావడం జరిగిందని,ఇట్టి విత్తనాలను సంబంధిత మండలాల అధికారులకు అప్పగించడం జరిగిందని ఆమె తెలిపారు. శుక్రవారం నుండి ఆగ్రోస్ కేంద్రాలలో,లైసెన్సుడు ఎరువుల దుకాణాలలో విత్తనాలు లభ్యమవుతాయని,అవసరం ఉన్న రైతులు తీసుకువెళ్లాలని ఆమె సూచించారు.పెసర విత్తనాలను రైతులు పచ్చిరొట్ట ఎరువులుగా వాడ రాదని,అందుకని ఈ సీజన్లో పెసర విత్తనాలను మరో 15 రోజుల తర్వాత అన్ని విత్తనాలతో కలిపి సరఫరా చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.జిల్లాలో విత్తనాలను బ్లాక్ మార్కెట్ గా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ఒకవేళ విత్తనాలు విక్రయించినట్లు దొరుకుతే అట్టి షాపులను సీజ్ చేయడంతో పాటు, యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. రైతులు సీజన్ కు తగ్గట్టు విత్తనాలను వాడుకోవాలని, అధిక లాభాలు పొందాలని సూచించారు.

# రిజర్వేషన్లు పెంచి బీసీల వాటా బీసీలకు దక్కాకె స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి

## - సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రిజర్వేషన్లు పెంచి బీసీల వాటా బీసీలకు దక్కాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ లోని వాగేశ్వరి డిగ్రీ కళాశాల లో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు పెంపు భవిష్యత్తు కార్యాచరణ సెమినార్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కుల గణన విషయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీని కచ్చితంగా నెరవేరుస్తారనె ఇప్పటికీ నమ్ముతున్నామని, రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్తారని బిసిలు విశ్వసిస్తున్నారని అన్నారు. జూన్ 4న ఎన్నికల కోడ్ ముగియగానే రాష్ట్రంలో కులగనణ చేపట్టడానికి ప్రత్యేకంగా



ఒక కులగనణ కమిషన్ ను ఏర్పాటు చేసి తక్షణమే కులగనన ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి విజ్ఞప్తి చేశారు. బిసి రిజర్వేషన్లు పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళతామని అధికారికంగా ఈరోజు వరకు ఎక్కడ కూడా చెప్పలేదన్నారు. బీసీలకు గతంలో రిజర్వేషన్లు తగ్గించి అన్యాయం చేసిన కేసీఆర్ చేసిన పొరపాటు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేయడని తాము ప్రగాఢంగా నమ్ముతున్నామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలో బీసీ కులాల లెక్కలు తీయకుండా బీసీ రిజర్వేషన్లు తగ్గించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలను రాజకీయంగా గొంతు కోశారని, బిసి కులగనణ నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనడమే కాకుండా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎన్నికల బహిరంగ సభలలో అదేవిధంగా, స్వయంగా బీసీ సంఘాలకు హామి ఇవ్వడంతో బీసీలు విశ్వసించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి విశేషంగా కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈడిగా శ్రీనివాస్ ,బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిఎస్ ఆనంద్,రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్,, వివిధ జిల్లాల అధ్యక్షులు బ్రహ్మండబేరి నరేష్ ,నల్లవెల్లి ,శంకర్, మల్లేష్ యాదవ్,గాజుల నాగ్ రాజు ,ఐల ప్రసన్న,అరుణ, జలజ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

## - బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తే..అడ్డుకుంటామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గురువారం ఉదయం కరీంనగర్ జిల్లా కేంద్రంలో బిసి సంఘం రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ బీసీ, కుల సంఘాల నాయకులు హాజరైనారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజారాం యాదవ్ హాజరై మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి విజయభేరీ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేతుల మీదుగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని అన్నారు. బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తే.. దాదాపు 23 వేల పైచిలుకు ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. కానీ..లోక్ సభ ఫలితాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని రాజారాం యాదవ్ ఆరోపించారు. ఇప్పటికే ఎన్నికల కమిషన్, అధికార యంత్రాంగానికి సీఎం ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



కులగణన, సామాజిక న్యాయం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందిన కాంగ్రెస్.. మరోసారి బీసీలను మోసం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒక మాట, తర్వాత మరో మాట మాట్లాడటం..రేవంత్ రెడ్డి రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి, కులగణన బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసేందుకు.. విధివిధానాల కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే కులగణన నిర్వహించి, దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి ప్రభుత్వానికి సూచించారు. దశాబ్దాల సామాజిక వర్గాల న్యాయమైన డిమాండ్ సాధన కోసం తెలంగాణ తరహా మరో పోరాటానికి అంతా సిద్ధం కావాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం కులాలు, పార్టీలకు అతీతంగా ఐక్యం కావాల్సిన అవసరం ఉందని పూలే యునైటెడ్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు గుంజెపడుగు హరిప్రసాద్ అన్నారు. అలాగే.. బీసీ జనసభ తలపెట్టిన జూన్ 8న మహాధర్నా, 15న సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు సత్యం యాదవ్, గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నం అనిల్ గౌడ్, రాష్ట్ర గౌడ్ సంఘం మహిళ కన్వీనర్ పూదరి రాజేశ్వరి గౌడ్, పద్మశాలి సంఘం నాయకులు కట్ట ఆనందం, వోడ్నాల రాజు, మున్నూరుకాపు సంఘం నాయకులు వరాల శ్రీనివాస్, రజక సంఘం నాయకులు జక్కనపెల్లి శంకర్, బీసీ సంఘాల నాయకులు కడారి ఐలయ్య, తుల భాస్కర్ రావు, చల్లోజి రాజు, గుడిసెల రమేష్ గౌడ్, కాల్వ మల్లేశం యాదవ్, సందబోయిన గీతాంజలి, గాలి రవీ యాదవ్, అడ్వొకేట్ జేఏసీ రాష్ట్ర నాయకులు లొడంగి గోవర్ధన్,తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహిస్తాం

## - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పదేళ్ల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావ వేడుకలను మూడు రోజుల పాటు బీఆర్ఎల్ పార్టీ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా నిర్వహిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు అన్నారు.కరీంనగర్ లోని భగత్ నగర్ లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఒడితల సతీష్ కుమార్, సుంకె రవిశంకర్, మాజీ మేయర్ రవిందర్ సింగ్, జడ్పీ చైర్మన్ విజయ, రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్లు



ఏనుగు రవిందర్ రెడ్డి, పొన్నం అనీల్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ , వీర్ల వేంకటేశ్వర్ రావు,బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి, జక్కుల నాగరాజులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి.రామకృష్ణ రావు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా నుంచి వెయ్యి మంది బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో హైదరాబాద్ కు జూన్ 1న సాయంత్రం 5:30గంటలకు గన్ పార్క్ వద్దకు వెళ్లి అక్కడి నుంచి సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న అమరవీరుల స్తూపం వరకు ర్యాలీగా వెళ్లనున్నట్లు పేర్కొన్నారు.జూన్ 2న హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు జాతీయ జెండాతో పాటు గులాబీ జెండాను ఎగురవేసే కార్యక్రమంలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.జూన్ 3న కరీంనగర్ తీగలగుట్టపల్లిలోని కేసీఆర్ భవన్ ఆవరణలో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయడం జరుగుతుందని అనంతరం వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు.పద్నాలుగేళ్లు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాటు తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన

## - జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్

**సూర్య జమ్మికుంట**



రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన ప్రజా వ్యతిరేక కొనసాగుతుందని, జమ్మికుంట జడ్పిటిసి, డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా కాంగ్రెస్ పాలన ప్రజలకు ఎంతగానో మేలు చేస్తుందని భావించిన తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి పాలన మొండి చేయి చూపిస్తున్నదని విమర్శించారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలల గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ మేనిఫెస్టోలో రూపొందించిన. ఏఒక్క అంశం కార్యచరణ దాల్చలేదని వ కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప, మరి ఏదీ కూడా కార్యచరణ దాల్చలేదని ఆరోపించారు గత ప్రభుత్వం తెలంగాణ అధికార ముద్ర ఏర్పాటు చేసిన పది సంవత్సరాలు అయినప్పటికీ ఎవరు కూడా దానిపైన అభ్యంతరం చేయలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని రాజముద్రలో మార్పులు చేయడం సిగ్గుమాలిన చర్య అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సమయాన్ని వృధా చేయడం తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని విమర్శించారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల కోడ్ అనంతరం ప్రజా సమస్యల పైన నిరంతరం పర్యవేక్షించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రస్తుతం వానకాల సీజన్ రాబోతున్న సందర్భంలో విత్తనాలు,ఎరువుల కొరత రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పాలన కూడా తెలంగాణ ద్రోహులు చెప్పిన విధంగానే పనిచేస్తుందని రేవంత్ రెడ్డి పాలన పిచ్చి తుగ్లక్ పాలనను తలపిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు

# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఆర్టీసీ డిపో క్రాస్ వద్ద సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిఐటియు పతాకాన్ని కదిరే రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాడేది సిఐటియు అని అన్నారు. కనీస వేతనం 26 వేలు ఉండాలని, కార్మికుల హక్కుల ను సాధించడం కోసం అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటం చేస్తామని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాలను అనుసరించే విధానాన్ని ఎండగట్టాలని, భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయాలని, బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి నిత్యవసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బండ హమాలి అధ్యక్షుడు కొంకట చంద్రయ్య, మైసా చేరాలు, కొడిమాల వెంకటేష్, అందేసి రవి, మోర మహేష్, కొమ్ముల రవి, చిరంజీవి, సారయ్య, రాజపెల్లి శంకర్ పాల్గొన్నారు.

# క్షయ నియంత్రణ వ్యాక్సిన్ పై శిక్షణ కార్యక్రమము

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లాలోని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల యొక్క వైద్యాధికారులకు, %మీాన్రూ% డాక్టర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, హెల్త్ సుపర్వైజర్లు, హెల్త్ ఎడ్యుకేటర్లకు పెద్దలకు క్షయ నియంత్రణ వ్యాక్సిన్ పై ఒక రోజు శిక్షణ కార్యక్రమము గురువారం నిర్వహించడం జరిగింది.ఇప్పటి వరకు జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణకు 0 నుండి 5 సం,,ల పిల్లలకు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. క్షయ వ్యాధి నివారణ కోరకు ఇక నుండి 18 సం,,ల పై బడిన వారికి కూడా క్షయ వ్యాధి నియంత్రణ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.సుజాత మాట్లాడుతూ భారత దేశంలో, తెలంగాణలో క్షయ వ్యాధి అరికట్టవలసిన అవసరం, అవకాశ్యత ఉంది అని ఇందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 18 సం,,ల పై బడిన వారికి ముఖ్యంగా బరువు తక్కువ ఉన్నవారు. మధుమేహ వ్యాధి గ్రస్తులు, టి.బి. వ్యాధి సోకిన వారితో నివసించే కుటుంబ సభ్యులు తప్పని సరిగా వ్యాక్సినేషన్ చేయించుకోవాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని డా. కె.వి. రవీందర్ రెడ్డి, జిల్లా టి.బి. అధికారి నిర్వహించారు. ఈ కార్యక్రమములో డా. అతుల్ నిగమే, డా. విష్ణు, డా. ఆదిత్య %ఔనూ% కన్సల్టెంట్స్ శిక్షకులుగా నిర్వహించారు. డా. సజీదా అతహరి, డి.ఐ.ఓ., డా. చందు, డీప్యూటీ డి.యం.హెచ్.ఓ.డా. సనా జవేరియా, %లూ.వీజఒ% , ప్రాథమిక ఆరోగ్య కేంద్రల యొక్క వైద్యాధికారులకు, %మీాన్రూ% డాక్టర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, హెల్త్ సుపర్వైజర్లు, హెల్త్ ఎడ్యుకేటర్లకు పాల్గొన్నారు.

# గౌడ కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

ఇటీవల అగ్ని ప్రమాదంలో ఈత చెట్లు కాలిపోయి గౌడ కులస్తుల జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 1200 కి పైగా ఈత చెట్లు దగ్ధంకాగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం దగ్ధమైన ఈత వనాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా, ఎక్సైజు



సూపరింటెండెంట్ సత్తయ్యతో నష్టపరిహారంగురించి మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సిరికొండ గ్రామంలో సుమారు 1200 పైగా ఈత చెట్లు కాలిపోవడం చాలా బాధాకరమని,దీనిపై ఆధారపడ్డ కుటుంబాలు జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. నష్టపోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని,గ్రామానికి సంబందించిన పలు సమస్యలను విప్ దృష్టికి తీసుకురాగా ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్అధ్యక్షులు వేముల సుభాష్, జెడ్పిటిసి రాజేందర్, మాజీ సర్పంచులు తిరుపతి, అశోక్ రావు, ఎన్నం కిషన్ రెడ్డి, పార్టీ నాయకులు సిగిరి అంజిత్, మహేష్, సత్తయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం లో పాల్గొన్న ఆది

**సూర్య మేడిపల్లి/భీమారం**

మండలంలోని రంగాపూర్ గ్రామంలో గురువారం రోజు జరిగిన పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం లో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు,ప్రజలు పాడి పంటల తో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలలో ఉండాలని పెద్దమ్మతల్లిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి,భీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు,రంగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నిజాముద్దీన్,లింగం పేట్ మాజీ ఎంపీటీసీ కొమురయ్య, మన్నెగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రెసిడెంట్ గంట గంగరాజం, వెంకట్రావ్ పేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రెసిడెంట్ కొత్తపల్లి అజయ్, మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ ఎండీ సయ్యద్, బీ సీ సెల్ మండల ప్రెసిడెంట్ మాదాం వినోద్,సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య,దాసరి శంకర్, శ్రీనివాస్ రెడ్డి,రాజిరెడ్డి,జలంధర్ రెడ్డి,ఉత్కం శంకర్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు..ఎస్సై చిరంజీవి

**సూర్య మెట్‌పల్లి:-**



ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి అన్నారు. గురువారం మల్లాపూర్ మండలంలోని గోదావరి, వాగుల నుండి అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్ లను మండలం లోని వేంపేట రోడ్డులో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



## గెలుపు ను ఓర్వలేకే జువ్వాడి ఆరోపణలు...

**సూర్య మెట్‌పల్లి:-**

కోరుట్ల నియోజకవర్గం లో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపును ఓర్వలేకనే జువ్వాడి నర్సింగరావు, కృష్ణ రావు లు అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని ఎంపీపీ మారు సాయి రెడ్డి అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో నాలుగు సార్లు టీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గెలుపొందాడని, అందులో రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందన్నారు. కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చేసిన అభివృద్ధిని చూసి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు ప్రజలు మళ్ళీ పట్టంకట్టారని ఫోన్ ట్యాపింగ్ లతో గెలవలేదన్నారు. ఎన్నికల్లో గెలవాలంటే ప్రజల ఆదరణ ముఖ్యమని. జువ్వాడి నర్సింగరావు కు ప్రజల ఆదరణ లేకపోవడంతో ఓడిపోయాడని ప్రజలు తిరస్కరించిన ఇంకా నియోజకవర్గంలో ఉంటూ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, బీ ఆర్ ఎస్ పార్టీ పై అనవసరపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు.కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న వారిపై అనవసరపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దారిశెట్టి రాజేష్, తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్, ఆకుల ప్రవీణ్, మొరపు తేజ, వెంకటేష్, ప్రణయ్ గౌడ్ ,శ్యామ్, నరేష్ ,సతీష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా దారులపై కఠినంగా వ్యవహరించాలి

**- జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్సీ లేఖ**

**సూర్య జగిత్యాల**

రాష్ట్రంలో యువత నిర్వీర్యానికి కారణమవుతున్న మాదక ద్రవ్యాలు గంజాయి, మత్తు పదార్థాలను నిషేధించబడిన గుట్కా విక్రయాలు వినియోగాన్ని పూర్తిగా నిలువరింపచేయబడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం నాడు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు ఒక లేఖ రాశారు. దేశ భవిష్యత్, భావి నిర్మాతలైన యువత రాష్ట్రంలో నిర్వీర్యానికి కారణమవుతున్న మాదక ద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలను, గుట్కా వినియోగాన్ని కూడా ప్రభుత్వం నిషేధించుట హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు. అయితే ఈ పరిస్థితిలో రాష్ట్రంలో యువత నిర్వీర్యానికి కారణమవుతున్న మాదక ద్రవ్యాలైనటువంటి గంజాయి,డ్రగ్స్ తోపాటు, ప్రస్తుతం నిషేధించబడిన గుట్కా కూడా అందుబాటులో లేకుండ విక్రయాలను అరికట్టడంతోపాటు అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపే విధంగా సంబంధిత పోలీస్ డిపార్ట్మెంట్ అలర్ట్ చేయటంతోపాటు మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలకు సంబంధించి ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారానికి ప్రాధాన్యత కల్పింపబడే ఆవశ్యకతను పెంపొందించాలని జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను కోరారు.



## తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

**- ఆర్డీవో ఎన్.శ్రీనివాస్**

**సూర్య మెట్‌పల్లి:-**

వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్‌పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అన్నారు.గురువారం ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు, వయోధికుల రక్షణ చట్టం అవగాహన పుస్తకాలను ఆర్డీవో ఎన్.శ్రీని వాస్ ఆవిష్కరి ంచారు. అనంతరం వయోధికుల చట్టం కింద తల్లిదండ్రులు దాఖలు చేసిన కేసులను విచారించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తల్లిదండ్రులైన వయోవృద్ధులను పోషించక నిరాదరి స్తున్న, వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు.వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష ,జరిమాన విధించే వీలుందన్నారు. జిల్లాలో వయోధికుల రక్షణ,నిరాదరణ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను, మెట్‌పల్లి డివిజన్ పరిది లో సేవలను అందిస్తున్న సీనియర్ సిటీజన్స్ డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్ లను ఆర్డీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, జిల్లా,డివిజన్, మండలాల ,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య మల్లాపూర్**



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళలకు చీరలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషేర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా కిసాన్ సెల్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ కార్యదర్శి యండి రఫీ, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి పోగుల నారాయణ, ఎంపీటీసీ మైస లక్ష్మి, నాయకులు అశోక్, మహ్మద్ జాఫర్, గణేష్, నర్సయ్య,మహేష్, సుధాకర్,రాజేషం, రాజేష్, ప్రభాకర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు..

**సూర్య మెట్‌పల్లి:-**



తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మెరకు ఆయన నివాసం లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా, వేములవాడ దేవస్థాన మాజీ డైరెక్టర్ కూన గోవర్ధన్,జిల్లా సేవ దళ్ అధ్యక్షులు అందే మారుతీ, కోరుట్ల అసెంబ్లీ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, ఆనంద్ రెడ్డి, తోగిటి నాగరాజు,ముద్దం ప్రశాంత్, కోరే రాజ్ కుమార్,యండి మాజీద్, సమీర్ సర్కార్, చింటూ, అరుణ్,మణి,జగదీశ్, తదితరులు పాల్గొన్నారు..

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ప్రగతిని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర సారంగాపూర్ మండలంలోని లచ్చక్కపేట, నాగునూరు గ్రామాల మండల ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ప్రగతిని గురువారం పరిశీలించారు. మండలంలో గుర్తించబడిన 10 పాఠశాలలో నిర్మాణ పనులను 31వ తారీఖు వరకు పూర్తి చేయాల్సిందిగా ఆదేశించినారు. పాఠశాలకు కావాల్సిన అన్ని వసతులు కల్పించాల్సిందిగా పనులలో నాణ్యత ఉండేటట్లుగా ఆదేశించారు కార్యక్రమములో వారి వెంట పంచాయతీ రాజ్ ఈ ఈ రహమాన్, డిప్యూటీ ఈ ఈ, ఏ ఈ,ఎంపిడిఓ, ఎంపీఓ, కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




సూర్య
ప్రజా దినపత్రిక
www.suryaa.com
పెద్దపల్లి
శుక్రవారం 31 మే 2024 5

# చిన్నతనం నుంచి మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి

**- స్వశక్తి మహిళ సంఘాల ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు**

**- కలెక్టర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అందజేత**

**-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**సూర్య, సెంటినరీ కాలనీ 04 :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ అనంతరం స్వశక్తి మహిళా సంఘాలు ఉపాధి కల్పనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటిస్తూ, పిల్లలు పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అని ప్రశ్నించారు. మన జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ముందస్తుగా మనం మంచి ఆరోగ్యంతో ఉండాలని, దీనికోసం చిన్నతనం నుంచే మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, రోజు కొంత సమయం శారీరక దృఢత్వం కోసం వ్యాయామం, క్రీడలు ఆడడం వంటివి చేయాలని అన్నారు. అనంతరం స్వశక్తి మహిళా సంఘాలు స్కూల్ యూనిఫామ్ కుట్టే సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్, మహిళలతో కలిసి ఏకరూప దుస్తులు కుట్టారు. ప్రస్తుతం సుందిళ్ల గ్రామంలో స్వశక్తి సంఘాలకు 1728 మంది విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తుల కుట్టే ఆర్డర్ అందించామని, మొదటి జత దుస్తులు కుట్టడం పూర్తయిందని, ప్రస్తుతం రెండవ జత దుస్తుల కుట్టుడు పని జరుగుతుందని అధికారులు వివరించారు. ప్రభుత్వం తరపున వచ్చే ప్రతి ఆర్డర్ స్వశక్తి మహిళా సంఘాలకే అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్డర్ల పైనే ఆధారపడకుండా ప్రైవేట్ రంగంలో గల అవకాశాలను సైతం మహిళా సంఘాలు అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లాలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఆసక్తి గల వారికి బ్యూటిషన్ కోర్సులు నేర్పిస్తామని, అదే విధంగా కొన్ని మహిళా సంఘాలు కలిసి విజయ డైరీ తో ఒప్పందం చేసుకొని చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటున్నాయని, ఈ రకంగా వివిధ ఉపాధి అవకాశాలు మహిళా సంఘాలకు కల్పించేందుకు పూర్తి సహకారం అందజేస్తామని, అనంతరం మహిళా సంఘాల మహిళలను కలెక్టర్ సన్మానించారు.

**సుందిళ్లలో జిల్లా కలెక్టర్ పర్యటన :-**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ గురువారం పర్యటించారు. ప్రైమరీ స్కూల్ ను సందర్శించారు. పాఠశాల విద్యార్థులకు యూనిఫాం లు పంపిణీ చేశారు. మహిళా శక్తి సెంటర్ లో యూనిఫామ్స్ కుడుతున్న మహిళా ట్రైలర్స్ తో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ జల్సా. అరుణశ్రీ, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, డీఈఓ మాధవి, అడిషనల్ డీఆర్డీఓ కొమ్మెరా సత్యనారాయణ, ఎంపీడీఓ బీ. శైలజా రాణి, ఎంపీఓ మూల సమ్మిరెడ్డి, డీపీఎం కానిగంటి రవి,మండల వ్యవసాయ అధికారి భూక్యా మోహన్, ఐకెపి ఎపీఎం గొట్టే స్వరూప రాణి, సీసీ వైనాల బాపు, ఆర్ రవీందర్ పాఠశాల అకడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి ఎం షేక్ పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**సూర్య జూలపల్లి**

ఏఐసీసీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శ్రీధర్ బాబు మంథని నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజల మన్ననలను పొందుతూ కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధ్యక్షులుగా మొదలై జాతీయ కార్యదర్శి ఎదిగి పార్టీలో,ప్రజల్లో మంచిపేరు గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ విప్,పౌరసరఫరాల శాఖ మంత్రిగా,సేవలందించి రాష్ట్రంలో గుర్తింపు పొందారని తెలంగాణ రాష్ట్రంలో ఐటి శాఖ మంత్రిగా పనిచేస్తున్న ఆయన రాబోయే కాలంలో ఉన్నత పదవులు పొందాలని మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి ఫకీర్ మహ్మద్,రైతు సమన్వయ సంఘం మండల అధ్యక్షులు సిరికొండ కొమురయ్య,బీసీ సెల్ మాజీ మండల అధ్యక్షులు పెసరు స్వామి,కందుకూరి అంజయ్య,చీదురు శ్రీనివాస్,వేల్పుల లింగయ్య,నెరువట్ల రమేష్, ప్రభాకర్ మానుమండ్ల వేణు,పాతకుల లచ్చయ్య,చింతమల్ల శ్యామ్,లక్ష్మణ్,రవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగులకు క్వాటర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు ఆర్జీ–3 %డ% అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కొరకు గురువారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తం 190 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 116 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 41 మంది ఉద్యోగులు హాజరై 36 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలో అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని ఆర్జీ–3 ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డివైపిఎం గుర్రం శ్రీహరి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్ర రెడ్డి , ఐఎన్టియుసి ప్రతినిధి సాయి కృష్ణ తో పాటు క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఆర్టీసీ కండక్టర్ మృతి.

**- విధి నిర్వహణలో ఘటన**

**- శోకసంద్రంలో కుటుంబం**

**- ఆవేదన వ్యక్తం చేసిన అధికారులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విధి నిర్వహణలో ఆర్టీసీ కండక్టర్ గుండెపోటుతో మృతి చెందిన ఘటన కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన కారంపూడి శంకర్ (57) కరీంనగర్ టు డిపోలో బస్సు కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం కరీంనగర్ నుంచి కాల్వ శ్రీరాంపూర్ టీఎస్.020బి 0611 బస్సు కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ శ్రీరాంపూర్ కు చేరుకున్నారు. అదే రోజు రాత్రి కాల్వ శ్రీరాంపూర్ లో నైట్ హాల్ట్ లో భాగంగా డ్రైవర్ గుర్రం రాకేష్ తో కలిసి కండక్టర్ శంకర్ కాల్వ శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బస చేశారు. ఉన్నట్లుండి రాత్రి రెండు గంటల సమయంలో శంకర్ కు ఛాతిలో నొప్పి రావడంతో డ్రైవర్ గుర్రం రాకేష్ కు విషయం తెలుపగా కండక్టర్ శంకర్ ను డ్రైవర్ రాకేష్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అదే బస్సులో తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం కండక్టర్ శంకర్ కొద్ది దూరము కాలినడకన నడుస్తూ ఆసుపత్రి ముందే కుప్పకూలి మృతి చెందాడు. గుండెపోటుతో మృతి చెందిన కండక్టర్ శంకర్ విషయం తెలియగానే ఆర్టీసీ అధికారులు హుటాహుటిన కాల్వ శ్రీరాంపూర్ కు చేరుకొని పూర్వ సమాచారము తెలుసుకున్నారు. మృతుడు శంకర్ భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఓంకార్ యాదవ్ వివరించారు. మృతునికి భార్య విజయ, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఆర్టీసీ డి ఎం వి మల్లయ్య అసిస్టెంట్ డిఎం విజయమ్మ ఆర్టీసీ సెక్యూరిటీ అధికారి డి లక్ష్మారెడ్డి తో పాటు ఆర్టీసీ సిబ్బంది శంకర్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ఉద్యోగి మరణం ఆర్టీసీకి తీరని లోటుగా ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి బంధువుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గురువారం మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. శ్రీధర్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, మరెన్నో ఉన్నతమైన పదవులు పొంది ప్రజలకు సేవ చేసే విధంగా ఆ భగవంతుని ఆశీర్వాదం ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షుడు గాజన వేన సదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచ˜ంద్రారెడ్డి, నాయకులు తులా మనోహర్రావు, బంగారు రమేష్, ఓరుగంటి కొము రయ్య గౌడ్, అల్లం దేవేందర్, రాణవేన శ్రీనివాస్, పులి ఇంద్ర కరణ్ రెడ్డి, శివరామకృష్ణ ,జిన్నా రామచంద్రారెడ్డి, కొండిల్ల ప్రశాంత్, గోలి సుధా కర్, మధుకర్, క్రాంతి ,రామచంద్రం, సురేష్ ,రాజేష్, శ్రీను, కుమార్ పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యతతోనే పేదరిక నిర్మూలన

**- తహసిల్దార్ ఎండి జాహెద్ పాషా.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సంపూర్ణ అక్షరాస్యతతోనే గ్రామాల్లో పేదరిక నిర్మూలన జరుగుతుందిని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ ఎండి జాహెద్ పాషా అన్నారు. గురువారం కాల్వరాంపూర్ మండలంలోని ఎదులాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జాహెద్ పాషా పాల్గొని ఎస్సీ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలన్నారు. రెండు గ్లాసుల ధోరణిని విడనాడాలని, ఆలయాల్లో ప్రవేశాన్ని అడ్డుకోకూడదని, కుల మతాల తారతమ్యం చూపరాదని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలకోటి రామ్మోహన చారి, ఎస్సై బి ఓంకార్ యాదవ్, మెడికల్ ఆఫీసర్ భావన, ఆర్ ఐ ఉదయశ్రీ, పౌర హక్కుల దినోత్సవ ప్రత్యేక అధికారి రాజశేఖర్, అంబేద్కర్ సంఘం నాయకులు, కార్యాలయ సిబ్బంది విష్ణు, స్వామి, స్థానిక నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు...

**సూర్య- పెద్దపల్లి టౌన్**

జిల్లా కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం ముందు పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంథని శాసన సభ్యులు, ఐటి పరిశ్రమల శాఖ మాత్యులు,శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ కో ఆర్డినేటర్ కమ్మరగొని చౌదరి గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు అరగొండ రాజ్ కుమార్, చిటవేన వినోద్ యాదవ్,గౌరెడ్డిపేట సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జడల రాజు, మద్దుల ప్రశాంత్, మాజీ వైస్ ఎంపిపి కట్కూరి సుధాకర్ రెడ్డి,అడ్వకేట్ డి.వి.ఎస్ మూర్తి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తి రాజయ్య,బొడ్డుపల్లి అశోక్,గుర్రాల రాజు మిడిదొడ్డి వెంకటేష్,ధర్గుల సతీష్, పొగాకుల సదయ్య,పిన్ రెడ్డి సుధాకర్ రెడ్డి, తొగరి సంపత్,దూడపాక స్వామి,రొడ్డ దేవేందర్ లు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులకు అవసరమైన మేర విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయి

## - నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లాలో టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని జిల్లా కో ఆపరేటివ్ మార్కెట్ సొసైటీ లిమిటెడ్ ఎరువులు పురుగు మందులు విత్తనాల దుకాణాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వానాకాలం 2024 పంటకు జిల్లాలో అవసరమైన మేర విత్తనాలు అందుబాటులో స్టాక్ పెట్టుకున్నామని, రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. అదేవిధంగా మన జిల్లాలో విత్తనాల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ కొరత రాకుండా అప్రమత్తంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాలు విక్రయం కాకుండా గట్టిగా నిఘా ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులతో కలిపి టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విడిగా ఉన్న సంచులోని విత్తనాలను కొనుగోళ్లు చేయవద్దని. ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోళ్లు చేసిన డీలర్ నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వానకాలం సీజన్ కు గాను పత్తి పంట సాగయ్యే 57 వేల ఎకరాలకు అవసరమైన 1,65,000 ప్యాకెట్స్ విత్తనాలకు ఇప్పటివరకు 71 వేల పత్తి ప్యాకెట్లు నిల్వ ఉంచడం జరిగిందని, అమ్మకాల కనుగుణంగా మిగతా పత్తి ప్యాకెట్లు తెప్పించడం జరుగుతుందని అన్నారు.ఈ వాన కాలంలో వ్యవసాయ శాఖ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగ విత్తనాలను 60 శాతం సబ్సిడీపై అందించడం జరుగుతుంది. జీలుగ విత్తనాలు జిల్లాకు 2717.5 క్వింటాళ్లు, జనుము 599.2 క్వింటాళ్లు సరఫరా అయినాయని, జీలుగ క్వింటాలు ధర 9300 కాగా, రూపాయలు 5580 రాయితీ తో, రైతు రూపాయలు 3720 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.జీలుగ 30 కిలోల బస్తాకు 60 శాతం రాయితీతో తీసివేస్తే రైతు రూపాయలు 1116 చెల్లించాల్సి ఉంటుందని, 30 కిలోలు రెండున్నర ఎకరాలకు విస్తీర్ణానికి సరిపోతుందని, జనుము క్వింటాల్ ధర రూపాయలు 9050 కాగా, 5430 రూపాయలు రాయితీతో, రైతు 3620 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. జనుము 40 కిలోల బస్తాకు 60 శాతం రాయితీతో రైతు 1448 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రజల మనసు గెలిచిన నాయకుడు ఎమ్మెల్యే సత్యనారాయణ

## - ఆగస్టులో రైతు రుణమాఫీ - ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బడా నాయకులు జైలుకు

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి : తాళ్లపల్లి సంపత్

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ పాలనపై అసత్యపు ఆరోపణలు చేసిన జీవి రామకృష్ణారావు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ మాట్లాడుతూ నిన్నటి మీడియా సమావేశంలో జీవి.రామకృష్ణారావు మాట్లాడుతూ పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేని వ్యక్తి ఎమ్మెల్యే సత్యనారాయణ అని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మానకొండూరు నియోజకవర్గ పేదల పెన్నిధి. పేద ప్రజలు పై ప్రేమ ఆప్యాయత ఉన్న నాయకుడిని నియోజకవర్గ ప్రజలు మానకొండూర్ ఎమ్మెల్యేగా కవ్వంపల్లి సత్యనారాయణ గెలిపించుకున్నారని తెలిపారు. జీవి రామకృష్ణారావు మామ కెప్టెన్ లక్ష్మీ కాంతారావు లేకుంటే ఆయన రాజకీయాల్లో గుండు సున్నా అని చింత సచ్చిన - పులుపు చావలేదు అన్నట్టుగా జీవి రామకృష్ణారావు



మాటలు ఉన్నాయని మండిపడ్డారు. మామ పలుకుబడితో సుడా చైర్మన్ అయినప్పటికీ మానకొండూరులో ఎలాంటి అభివృద్ధి చెయ్యలేని అసమర్థుడు జీవిఆర్ అని తెలిపారు. ప్రజా నాయకుడు ఎమ్మెల్యే సత్యనారాయణ విమర్శించే స్థాయి జీవి రామకృష్ణారావుకు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలో తరుగు పేరుతో రైతులను అడ్డగోలుగా దోచుకున్న నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీదన్నారు. కాంగ్రెస్ పాలనలో వరి ధాన్యం కొనుగోలు చేసిన రెండు నుండి మూడు రోజుల్లోనే రైతు అకౌంట్లో డబ్బులు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పెద్ద తలకాయలే జైల్లోకి వెళ్లే రోజులు ముందున్నాయని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు జైల్లోకి వెళితే రాజకీయం సన్యాసం తీసుకుంటారా జివిఆర్ అని సవాల్ విసిరారు. అధికారం పోయిన ఆరు నెలల్లో నాయకులను కాపాడుకోవాల్సిన దీన పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీ ఉందని కాంగ్రెస్ పార్టీ పదేళ్లు అధికారంలో లేకున్నా ఒక్క నాయకుడు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా పార్టీలోనే కొనసాగిన గొప్పతనం కాంగ్రెస్ పార్టీ నాయకులదన్నారు. ఎమ్మెల్యే సత్యనారాయణ మీద, కాంగ్రెస్ పార్టీ పైన కానీ అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామని సంపత్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు గసికంటి సంపత్, రామిడి తిరుమల్ రెడ్డి, మీసా సత్యనారాయణ, కొత్తకొండ శంకర్, రామిడి తిరుపతి,మర్రి ఓదెలు, జిల్లాల చంద్రయ్య, జడల రమేష్,కనకం అశోక్,బొంగోని సునీల్ గౌడ్,వాల అంజుత్ రావు,తాళ్లపెల్లి నరేష్ గౌడ్, ఎండి ఇర్ఫాన్, కొంద్ర సురేష్, కనకం కుమార్,రాపాక సుభాష్, బందెల మహేందర్, రామగిరి సంతోష్,బుర్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాల విరమణకు భద్రాచలం బయలుదేరిన హనుమాన్ స్వాములు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని హనుమాన్ స్వాములు గురువారం ఇరుముడి కట్టుకుని మాల విరమణ కు భద్రాచలం బయలుదేరి వెళ్లారు. జూన్ 1వ తేదీన హనుమాన్ జయంతి ఉండడంతో హనుమాన్ స్వాములు అదే రోజున మాలవిరమణ చేయనున్నారు. హనుమాన్ స్వాములు ఎంతో నియమనిష్ఠలతో, కఠిన నియమాలతో, భక్తిశ్రద్ధలతో 21 రోజులు, 11 రోజులు హనుమాన్ మాల దీక్ష తీసుకొని గురువారం ఉదయం ఇరుముడి పూజ కార్యక్రమం ముగించుకుని, గుడి చుట్టూ ప్రదర్శనలు చేస్తూ, శ్రీరామ నామాన్ని జపిస్తూ, హనుమాన్ ను స్మరిస్తూ కన్నె స్వాములు, గురుస్వాములు, స్వాములందరూ సంతోష సంబరాలతో వెంకటేశ్వర స్వామి, హనుమాన్ ఆలయంలో, శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపి టెంకాయ కొట్టి, దీక్ష సంపూర్ణం కావాలని, భద్రాద్రి రామయ్య దేవస్థానానికి ఆనంద ఉత్సవాలతో హనుమాన్ భక్తులు బయలుదేరి వెళ్లారు. భద్రాచలం బయలుదేరిన వారిలో గురుస్వాములు ముష్క శ్రీనివాస్, ముద్దెర శ్రీనివాస్, మల్లెత్తుల సదయ్య, ముష్క రంజీత్, కన్నె స్వాములు చీర నరేష్, నల్లూరి జోగేశ్వర్, నల్లూరి నాగసాయి, ఆవుల



అజయ్, స్వాములు పుట్ట మహేష్, కొలుపుల మహేష్, బొమ్మ శంకర్, దేవరకొండ ప్రమోద్, రణధీర్, శ్రీకాంత్, అనిల్, వంశీ, దీక్షిత్, సాత్విక్, సాయి, కుమార్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



శాతవాహన యూనివర్సిటీ వద్ద కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనా రాయణ ఆధ్వర్యంలో ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహి ంచినారు. ఈ కార్య్ర కమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకార భాస్కర్ రెడ్డిలతో కలిసి నగర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి రేకుర్తి 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాలబద్రి శంకర్ అట్టి కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి వాహనదారులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది

# హనుమాన్ భక్తులకు ఉచిత అల్పాహారం పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జై హనుమాన్ సేవ సమితి కొత్తపల్లి వారి ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులకు ఉచిత అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ పంపిణీ గురువారం నుండి శనివారం వరకు వుంటుందని నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమము 7 సంవత్సరాలు పూర్తిచేసుకుని 8వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తపరచారు. దీనికోసం ఎవరైనా దాతలు పండ్లు, పాలు ,మజ్జిగ,మంచినీరు బాటల్స్ కు కొరకు సహకరించగలరని కోరారు.

# ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్:**

జిల్లా కేంద్రంలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్ఫూర్తి వికలాంగుల అనాధ ఆశ్రమంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి సర్వేశ్ మంథని మండల యూత్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్, ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొయ్యల దేవేందర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోగుల శంకర్, కన్నూరి రవి యూత్ నాయకులు రాయినేని కుమార్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనాధ ఆశ్రమంలో కేకు కట్ చేసి పండ్లు మరియు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్తి అనాధ ఆశ్రమ నిర్వాహకులు మరియు పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కొండగట్టు మహా క్షేత్రంలో శ్రీ శిరిడి సాయి భక్త భజన మండలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈనెల 30, 31, జూన్ 1 తేదీలలో ఎంతో ప్రసిద్ధిగాంచిన భక్తుల పాలిట కొంగుబంగారంగా వెలుగొందుతున్న కొండగట్టు అంజన్న మహా క్షేత్రంలో జరుగుతున్నటువంటి పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజు భద్రాచల పుణ్యక్షేత్రం నుండి కార్య నిర్వహణ అధికారి రమాదేవి యొక్క ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు పండ్లు ఫలాలు, సమర్పిస్తున నేపథ్యాన్ని పురస్కరించుకొని ఆలయ అధికారులు యొక్క ఆహ్వానం మేరకు శ్రీ శిరిడి సాయి భక్త భజన మండలి సభ్యులు 35 మంది పాల్గొని భజన లు,కోలాటం ,నృత్యాలు చేసుకుంటూ తమ యొక్క భక్తి ప్రపత్తులను చాటు కొని భద్రాచలం నుంచి వచ్చిన వారికి స్వాగత సుమాంజలులు పలికారు. అనంతరం భజన సత్సం గము మరియు హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించడం జరిగింది. ఈ మూడు రోజులలో ఎక్కడెక్కడ నుండో నలు మూలల నుండి హనుమత్ భక్తులు ధార్మిక బాంధవులు వేలాదిగా తరలి వస్తున్నారని ఇందులో భజన సత్సంగము మరియు కోలాటం నాట్యాలు చేసే అదృష్టాన్ని కల్పించినందుకు కొండగట్టు ఆలయ అధికారులకు దేవా దాయ ధర్మాదాయ శాఖకు శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి గౌరవ అధ్యక్షులు నలమంచి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో పాల్గొన్న వారందరికీ ఆ శ్రీరామచ ంద్రుడి యొక్క %ఎ%, పవన్ సుత హనుమంతుని యొక్క పరిపూర్ణ కృప కటాక్షం క్షణములు చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్, నలుమాచు రాణి, హరిణి, దయాసాగర్, పద్మా రెడ్డి ,సతీష్ సాయి,ముద్దసాని శంకర్ సాయి ,పద్మారెడ్డి తాటిపల్లి సతీష్ బాబు, శ్రీరాముల రాము, చిట్టిమల్ల కొండ య్య ,స్వర్ణలత. చకిలం స్వప్న వెలిచాల చంద్రమోహన్, పద్మ ,జిల్లా కృష్ణమూర్తి, కరుణ ,జంగం రమాదేవి ,రామిడి మమత ,యాOసాని కళ్యాణి జమున ,శ్రీనివాస్, లక్ష్మణ్ చంద్రశేఖర్, పాత విశ్వనాథం, రామ్ భద్రని పల్లె మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు ,రాచమడుగు వనజ, వేణు మహే శ్వరరావు, ధీరజ్ ,హన్సిక తదితరులు పాల్గొనగా వీరందరికీ ఆలయ అర్చక బృందంవేద ఆశీర్వచనాన్ని అందించారు. గర్భాలయ సందర్శన చేయించి అర్చన చేయించడం జరిగింది.

## భూత వైద్యులు మంత్రగాళ్లపై

# రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుల కొరడా

### -11 మంది పై కేసు, 9 మంది బైండోవర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని మంత్రాలు,చేతబడుల పేరుతో మోసం చేస్తున్న వారిపై రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు కొరడా ఝులిపించారు. గురువారం ఏకకాలంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న భూత వైద్యులు,మంత్రగాళ్లపై దాడులు నిర్వహించారు. అనంతరం 11 మందిపై కేసు నమోదు చేయడంతో పాటు తొమ్మిది మందిని బైండోవర్ చేశారు. మూఢనమ్మకాలను వ్యాపింపజేస్తూ నిరక్షరాశులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వచ్చిన ఫిర్యాదుపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బోయిన్పల్లి మండలం కోరం గ్రామానికి చెందిన జవ్వాజి ధనుంజయ్, రుద్రంగి మండలానికి చెందిన అంబటి నర్సయ్య, వేములవాడ మండలం చంద్రగిరికి చెందిన బొమ్మెళ మల్లేశం, ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన జగిరి పర్శరములు అలియాస్ పీర్ బాబా, గొట్టే రామస్వామి,గొట్టె వెంకటరాములు,గొట్టె శ్రీనివాస్,గొట్టె సురేందర్,గొట్టె శ్రీకాంత్,గొట్టె ప్రవీణ్ కుమార్, సిరిసిల్ల పట్టణం పెద్దూర్ కు చెందిన కడామంచి



రామస్వామి లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. మరోవైపు కోనరావుపేట మండలంకు చెందిన గొట్టే రవీందర్,గొట్టే దయాకర్, చందుర్తి మండలానికి చెందిన గొట్టే రామకృష్ణ ,మహమ్మద్ మజర్ అలీఖాన్, తంగళ్ళపల్లి మండలానికి చెందిన అన్నలదాస్ దశరతం,కంపెల్లి మహేష్, ముస్తాబాద్ మండలానికి చెందిన నడికుల నాగేంద్ర, సిరిసిల్ల పట్టణం పెద్దూర్ కు చెందిన టేకు నర్సయ్య,కడమంచి దుర్గయ్య లను బైండోవర్ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలే తప్ప మూఢనమ్మకాలు , చేతబడి,మంత్రాలు, నమ్మి ఇబ్బందుల పాలు కావద్దని సూచించారు. చేతబడి మూఢనమ్మకాలు నమ్మడం వల్ల కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వ్యక్తి చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందిం చుకోవాలని, అనారోగ్యం పాలైన వ్యక్తులు భూతవైద్యులను ఆశ్రయించకుండా ఆస్పత్రిలో చేరి వైద్యం చేయించుకోవాలని సూచించారు.వ ంత్రాలు, మూఢనమ్మకాల నెపంతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడులకు, ఇతరత్రా వాటికి పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకు ంటున్న ఈ రోజుల్లో నిరక్షరాస్యుల తోపాటు కొంతమంది చదువుకున్న వారు కూడా ఈ మూఢనమ్మకాలకు లోనై ఆర్థిక ంగా, మానసికంగా నష్టపోతున్నారన్నారు.ఇప్పటికే చాలా గ్రామాల్లో జిల్లా పోలీస్ శాఖ తరుపున , జన విజ్ఞాన వేదిక వంటి సంస్థల ద్వారా మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్య వంతులుగా చేయడం జరుగుతుందనా న్నరు.చేత బడి, మంత్రాలు, మూఢనమ్మకాల పేరుతో ఎవరినైనా ఇబ్బందులకు గురిచేస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

## రాజన్న సేవలో డాక్టర్ కిరణ్ కుమార్

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,దక్షిణ కాశీగా పేరుగాంచిన, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని గురువారం కరీంనగర్ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హాస్పిటల్ క్యాస్ట్రో ఇంట్రాలజిస్ట్ డాక్టర్ కిరణ్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గర్భాలయంలో కొలువుదీరిన స్వామివార్లకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఇష్టమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వారికి శేషవస్త్రం, లడ్డు ప్రసాదం అందజేసి వేదోక్త ఆశీర్వచనం చేయగా ప్రముఖ వ్యాపారవేత్త, పాత్రికేయుడు కటుకం శ్రీనివాస్ రాజన్న చిత్రపటాన్ని అందజేశారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం లోని రామన్నపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శ్రీధర్ బాబు యువసేన ఆధ్వర్యంలో గురువారం రోజున ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భీమరాజు కనకరాజు మాట్లాడుతూ శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో జీవిస్తూ మరెన్నో పదవులు చేపట్టాలని ఆ భగవంతుని కోరుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## బీసీ హాస్టల్ సందర్శించిన బీసీ వెల్ఫేర్ అధికారిని సంపూర్ణ...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో కేజీటూపీజీ క్యాంపస్ లో బీసీ హాస్టల్ లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు అవస్థలు పడడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హామీద్ మార్చి నెలలో రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ కు వెంటనే విచారణ చేసి ఈ విద్యా సంవత్సరంలోనే బీసీ హాస్టల్ ను పున ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. గురువారం రోజున బీసీ హాస్టల్ ను సిరిసిల్ల జిల్లా అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిని సంపూర్ణ మండల కేంద్రంలో మూతబడి ఉన్న బీసీ హాస్టల్ ను రాష్ట్ర బీసీ కమిషనర్ ఆదేశాల ప్రకారం పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలోనే బీసీ హాస్టల్ ను పున ప్రారంభించాలని ప్రస్తుత భవనానికి రిపేరు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని హామీద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల రాజ్ వీర్ వాసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన గుడిసె బాల రాజ్ కూతురు,వేములవాడ పట్టణానికి చెందిన నేరెళ్ళ రాజు గౌడ్ అనే వారు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని గురువారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. వారి వెంట కూరగాయల శేఖర్,మధు,గుడిసె కుమార్, రవి, ఆంజనేయులు, మహేష్,విజయ్ యాదవ్, అజీమొద్దీన్ తదితరులు ఉన్నారు.

## దళిత ఏఎస్ఐ పై అధికార పార్టీ నాయకుల దాడి అమానుషం

### - మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం..

**సూర్య గంభీరావుపేట**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో దళిత ఏఎస్ఐ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ భూర్గంపాడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న దళిత ఏఎస్ఐ ని కొట్టి దూషించిన అధికార పార్టీ యువజన నాయకుడు ఆయన అనుచరులను చట్టపరమైన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో దళితులపై దాడులను అరికట్టటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అధికారం ఉంది కదా అని దాడులు చేస్తే దళిత సంఘాలు చూస్తూ ఉండే ప్రసక్తి లేదని మండిపడ్డారు.తక్షణమే అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకొని మరల ఇలాంటివి రాష్ట్రంలో ఎక్కడ పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవకముందే కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితిమీరుతున్నాయన్నారు. పోలీస్ అధికారులను పోలీస్ స్టేషన్ ఆవరణలోనే కొట్టడం , అందులో ఒక దళిత అధికారి అని చిన్న చూపుతో దాడి చేయడం అనేది కాంగ్రెస్ నాయకుల ప్రవర్తన ఏ స్థాయికి దిగజారిందో ప్రజలు గమనిస్తున్నారని, నిందితులను వెంటనే శిక్షించాలని తెలంగాణ మాల మహానాడు సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్ నాందేడ్ అనిల్ కుమార్ నాందేడ్ మనోజ్ కుమార్ దయాకర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఊరి వేసుకుని వ్యక్తి మృతి

**సూర్య ముస్తాబాద్**

ఊరి వేసుకుని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలములో చోటుచేసుకుంది.గూడెం గ్రామానికి చెందిన బెదుర రాజయ్య (75)అనునతడు తన భార్య నడుము విరిగిందనీ బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఊరి వేసుకుని చనిపోయినడాని మృతుని కొడుకు బెదుర మల్లేశం పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ఎస్సై తెలిపారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జర్నలిస్టులను గుర్తించాలి

### - జె.ఎస్.ఎస్. యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వొడ్యాల వేణు

**సూర్య, వేములవాడ**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో గుర్తించాలని జర్నలిస్టుల సంక్షేమ సంఘం యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వొడ్యాల వేణు గురువారం విడుదల చేసిన ఒక ప్రత్యేక ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టులు మాత్రమేనని అన్నారు.ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,వ్యాపారస్తులు, కవులు,కళాకారులు, రచయితలు ఇలా సబ్బండ వర్గాల వారు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాల వారు ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉద్యమాలలో పాల్గొని రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులైన సంగతి ప్రస్తుత ప్రభుత్వాలు మర్చిపోవద్దని వేణు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్ళైనా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల బతుకులు మాత్రం ఏమీ మారలేదని ఆవేదన వ్యక్తంచేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ లో భాగంగా ఇందుకోసం జర్నలిస్టులు అందరూ సంఘాలకు అతీతంగా సమాయత్తం కావాలని జర్నలిస్టుల సంక్షేమ సంఘం యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వొడ్యాల వేణు విడుదల చేసిన ప్రకటనలో పిలుపునిచ్చారు.

# గ్రూప్ -1 ప్రిలిమ్స్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి - పటిష్టమైన పోలీస్ బందోబస్తు కల్పించాలి**

**- అభ్యర్థులు నిబంధనలు పాటించాలి.. - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



సూర్య కరీంనగర్ ప్రతినిధి

టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో జూన్ 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. చిన్న తప్పు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ లో 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో 34 ప్రైవేట్ విద్యాసంస్థలు, రెండు ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో 18,663 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు, ఫ్యాన్లు, లైట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గట్టి నిఘా మధ్య పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా సాగేలా చూడాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు కల్పించాలని, అభ్యర్థులను తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు విధానం ఉంటుందని, అభ్యర్థులు జూన్ 9న ఉదయం 9 గంటలకు ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని తెలిపారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించారని పేర్కొన్నారు. పరీక్ష ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. టీజీపీఎస్సీ రూపొందించిన నిబంధనలను అభ్యర్థులు పాటించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలుగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఒక్కో పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బంది మందులతో అందుబాటులో ఉండాలని సూచించారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలను గట్టి భద్రత మధ్య స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచాలని పేర్కొన్నారు. పరీక్ష జరిగే రోజున ఉదయమే ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రాలకు తగిన పోలీస్ భద్రత మధ్య తీసుకెళ్లాలని తెలిపారు. పరీక్ష ముగిసిన తర్వాత అభ్యర్థుల హాజరు, ఓఎంఆర్ షీట్ల సంఖ్యను సరిగా చూసుకోవాలని సూచించారు. ఏమైనా తేడాలు వస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఆయా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అలాగే ఎక్కడ ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు వచ్చేటప్పుడు ఏదైనా గుర్తింపు కార్డును తీసుకొని రావాలని తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాల్లో సిబ్బంది కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష రోజున కేంద్రంలో ఎంతమంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తారో లిస్టు తయారు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఏ చిన్న పొరపాటుకు ఆస్కారం ఇవ్వవద్దని, అధికారులంతా అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు వచ్చిన తర్వాత బయటకు వెళ్ళరాదని, ఇన్విజిలేటర్లు సైతం సెల్ ఫోన్లను తీసుకు వెళ్ళవద్దని తెలిపారు. టీజీపీఎస్సీ నిబంధనల మేరకు అధికారులు విధులు నిర్వర్తించాలని సూచించారు. పరీక్ష ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్, అడిషనల్ డీసీపీ జే కుమార్, కొండగట్టు జేఎన్టీయూ కళాశాల ప్రొఫెసర్ బీ సతీష్ కుమార్, కలెక్టరేట్ సూపరిండెంట్ కాలీ చరణ్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టీ శ్రీలక్ష్మి, మాస్ మీడియా అధికారి రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పున ప్రారంభానికి ముందే అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి ......

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

సూర్య-పెద్దపల్లి రూరల్

పాఠశాల పున:ప్రారంభ సమయానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిచేసి విద్యార్థుల కోసం పాఠశాలను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పాఠశాలలో ఉన్న వసతులు వంటి అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠ శాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య అనుగుణంగా బాలికలకు బాలు రకు ప్రత్యేకంగా టాయిలెట్లు అవసరమైన మేర నిర్మించాలని, 10 మంది బాలికల ఒక టాయిలెట్ ఉండాలని, బాలుర కోసం అధికంగా యూరినల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో అవసరమైన చిన్నచిన్న వసతులు కల్పించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీల వద్ద మొదటి దశ లో 25 వేల రూపాయల నగదు అందుబాటులో ఉంచిందని, వీటిని ఎటువంటి అనుమతి లేకుండా అత్యవసర నిధుల కింద అమ్మ ఆదర్శ కమిటీలు ఖర్చు చేయవచ్చని, సంబంధిత బిల్లులను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు అవసరమైన చిన్న చిన్న రిపేర్లు, తరగతి గదిలో అవసరమైన ట్యూబ్ లైట్ , ఫ్యాన్, ఇతర సామాగ్రిని ఎటువంటి అనుమతి లేకుండా అమ్మ ఆదర్శ కమిటీలు తమ వద్ద ఉన్న 25 వేల రూపాయలతో నేరుగా కొనుగోలు చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలో చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు రూపొందించి అనుమతులు జారీ చేస్తే ప్రతిపాదనల్లో 25% మేర మొబలైజేషన్ అడ్వాన్స్ మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలు పునఃప్రారంబించే సమయానికి ప్రతిపాదిత అభివృద్ధి పనులను అమ్మ ఆదర్శ కమిటీలు పూర్తిచేయాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రాబోయే విద్యా సంవత్సరంలో విద్యాబోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లోనే టాయిలెట్లను, హ్యాండ్ వాష్ లను, పరిసరాలను నీరు నిలవకుండా పరిశుభ్రంగా నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించాలని, పాఠశాల సంబంధించిన గేట్ మరమ్మతులు, ఇతర పనులను చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, డి.ఆర్.డి.ఓ ఆర్.రవీందర్,జిల్లా పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్, పాఠశాల హెడ్ మాస్టర్ పురుషోత్తం, ఎంఈఓ సురేందర్, ఏపిఎం దివ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ శ్వేత, క్లస్టర్ మెంబర్ రజిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఎరువులు విత్తనాలకు కొరత లేదు

**-నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం -కలెక్టర్ అనురాగ్ జయంతి**

సూర్య రాజన్న సిరిసిల్ల.

జిల్లాలో ఖరీఫ్ సాగు కోసం విత్తనాలు, ఎరువులకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. జిల్లాలో ఖరీఫ్ సాగులో భాగంగా వరి, పత్తి ఇతర పంటల విత్తనాలు, ఎరువులకు ఎలాంటి కొరత లేదని పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఎరువుల దుకాణ డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని రైతులందరూ ఈ విషయాన్ని గమనించి, ఎవరూ ఆందోళనలకు గురికాకుండా సహకరించాలని కోరారు.



# రాజన్న ఆలయ 28 రోజుల హుండీ ఆదాయం రూ.1.53 కోట్లు

**- బంగారం : 157.300 గ్రాములు**

**- వెండి : 12.5 కిలోలు - ఈ ఓ : రామకృష్ణ**

సూర్య, వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి 28 రోజుల ఆదాయాన్ని ఆలయ ఈఓ రామకృష్ణ పర్యవేక్షణలో హుండీలు విప్పి లెక్కించగా నగదు రూ. 1కోటి,53 లక్షల,48 వేల,267 ,బంగారం 157 గ్రాముల 300 మిల్లీ గ్రాములు, వెండి 12 కిలోల 500 గ్రాముల ఆదాయం సమకూరినట్లు ఈ ఓ రామకృష్ణ వెల్లడించారు.
హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులతో పాటుగా శ్రీ భ్రమరాంబిక సేవా సమితి వారు కూడా పాల్గొన్నారు.



# గంభీరావుపేటలో పడకేసిన పారిశుద్ధ్యం ...!

**- రోడ్లపై పేరుకుపోయిన చెత్త నిల్వలు.. - పందులు కుక్కలు, దోమలతో ప్రజల అవస్థలు...**

సూర్య గంభీరావుపేట

గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పల్లెల్లో స్వచ్ఛత కరువైంది. గంభీరావుపేట ప్రధాన రహదారిలో అంబేద్కర్ విగ్రహ ముందు,నర్మాలకు వెళ్లే ప్రధాన రహదారి వెంబటి చెత్తను రోడ్డుపైనే వేయడం వలన అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. పందులు కుక్కలు, కోతులు స్వైర విహారం చేయడంతో రోడ్ల వెంబడి వెళ్లే వాహనదారులు తీవ్ర అవస్థలు పడు తున్నారు. పల్లెల్లో కూడా చెత్త నిల్వలు పేరుకు పోతున్నాయి. సర్పంచుల పదవీకాలం ముగియడంతో స్పెషలాఫీసర్లను ప్రభుత్వం నియమించింది. స్పెషలాఫీసర్ల పాలనలో చెత్త డ్రైనేజీ నిల్వలు పేరుకు పోతున్నాయని చెత్త చెదారంతో రోజురోజుకు దోమల బెడద అధిక˘మవుతుందని, దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీ సిబ్బంది చెత్త తొలగి ంపులో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.





# గ్రూప్ వన్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ - 1 పరీక్ష ప్రతిష్టాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. గురువారం రోజున %×ణూజ% కాన్ఫరెన్స్ హాలులో కోర్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్ 1 పరీక్షను %ుఊూజ% నిబంధనల ప్రకారం నిర్వహి ంచాలని అన్నారు. పరీక్ష నిర్వహకు 22 మంది చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లు, 22 మంది పరిశీలకులు, 22 మంది డిపార్టుమెంటల్ అధికారులను, నలుగురు రూట్ అధికారులు, నలుగురు సహాయ రూట్ అధికారులు, నలుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, 157 మంది ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 22 పరీక్ష కేంద్రాల్లో జగిత్యాల లో 18, %జీచీఖ% లో ఒకటి, కోరుట్లలో 3 కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఈ గ్రూప్ 1 పరీక్షకు 7692 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షకు నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర ను నియమించినట్లు తెలిపారు. జూన్ 9



న జరిగే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి పరీక్ష కేంద్రాలకు నిశిత పరిశీలన చేసి పంపించడం జరుగుతు ందని, ఉదయం 9-30 నీ. లకు బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని తెలి పారు. అభ్యర్తులెవరు అనుమతి లేని వస్తువులు పరీక్ష హాల్ లోకి తీసుక వెళ్లరాదని తెలిపారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీసం మూడు సి.సి. కెమెరాలు అమర్చడం, అవసరమైన పక్షంలో అదనంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను సంబంధిత తహశీల్దార్లు పరిశీలించాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే రూట్లలో సమయానికి ముందే ఆర్.టి.సి. బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్.టి.సి. డిపో మేనేజర్ ను ఆదేశించారు. పరీక్ష నిర్వహించి సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు, కాన్ఫిడెన్షియల్ మెటరియల్ ను సురక్షింతంగా ఉంచాలని పోలీసు అధికారులను కోరారు. రూట్ అధికారులు ముందే ఆయా రూట్లలో పర్యటిం చాలని సూచించారు. అభ్యర్థులను ఎలాంటి ఎలక్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. పరీక్ష సమయం నకు ముందే అభ్యర్థులు వారి కేంద్రానికి ఉదయం 9 గంటలకే చేరుకోవాలని తెలిపారు. జూన్ 3 నుండి 11 వరకు జరిగే పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షను కూడా పకడ్బ ందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో సుమారు 700 మంది విద్యార్థులు మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాయనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, రీజనల్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, ఆర్డీఓ లు పి.మధుసూదన్, ఆనంద్ కుమార్, డీఎస్పీ రవీందర్, %ణవీూ% శ్రీధర్, ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్ గ్రామపంచాయతీని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు గ్రామపంచాయతీ చేసిన అభివృద్ధి పనులను జిల్లా పంచాయతీ అధికారి ఏ. రవీందర్ గురువారం సందర్శించారు. గురువారం స్థానిక ఎంపీడీవో సతీష్ కుమార్, విలాసాగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మనోహర్ రెడ్డి తో కలిసి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం, కంపోస్టు షెడ్, వైకుంఠ ధామం, నర్సరీ, క్రీడా ప్రాంగణాలను జిల్లా పంచాయతీ అధికారి తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పనులను పంచాయతీ అధికారి పరిశీలించి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసినట్టు ఎంపీవో సతీష్ కుమార్ తెలిపారు.

## ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం

### -మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి వి.హనుమ నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి వి.హనుమ నాయక్ అన్నారు. గురువారం కమాన్ పూర్ తహశీల్దార్ వారి కార్యాలయములో ఆకస్మిక తనిఖీ నిర్వహించి ధరణి పై సమీక్ష నిర్వహించారు. కమాన్ పూర్ మండలం లో 36 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వం ధరణి నందు చేసిన మార్పుల్లో భాగంగా %=ఖూ% గారికి అనుసందానం చేసిన వివిధ మాడ్యుల్ ల దరఖాస్తులను పరిశీలించారు. కుల,నివాస, ఆదాయ ధృవీకరణ పత్రాలు ఎప్పటికప్పుడు జారీ చేయాలని, అక్రమ మైనింగ్ పై నిఘా పెట్టాలని సూచించారు. తహశీల్దార్ ఆరిఫోద్దిన్, నాయబ్ తహశీల్దార్ సుదాటి కోటేశ్వర్ రావు, సీనియర్ సహాయకులు %ఖ%. మహేష్, గిర్దావర్లు సందాని,రవీందర్, జూనియర్ సహాయకులు మల్కా రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో శివాలయంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. శ్రీధర్ బాబు రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయురారోగ్యాలు దేవుడు ఇవ్వాలని శివాలయంలో పూజలు జరిపారు ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు, దేశిని కోటేశ్వర్, రాచపల్లి రమేష్, మొలుగూరి పద్మావతి, వీరన్న గౌడ్ దొగ్గల భాస్కర్ ,తిరుపతి శ్రీనివాసు గుల్లి జపాన్, మొలుగూరి సతీష్ చాంద్ పాషా, పోతిరెడ్డి మల్లయ్య, మాధవరావు, శ్రీనివాసు, రాచపల్లి శ్రీనివాస్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు

## సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలి

**సూర్య మల్లాపూర్**

రైతులందరికీ సకాలంలో విత్తనాలు,ఎరువులు అందించాలి లేని యెడల రైతుల పక్షాన దర్నాలు చేపడతామని మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం వద్ద రైతుల సమస్యల పై మాట్లాడుతూ.. జీలుగు, జనుము, పెసర్లు విత్తనాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని సకాలంలో అందించకపోవడంతో రైతులందరూ రోడ్ల పై రాస్తారోకో చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులోకి తీసుకురావాలని, జూన్ మొదటి వారంలో రైతు బంధు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, బీజేవైఎం మండల అధ్యక్షులు పందిరి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు అశ్విన్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు శీను, కార్యవర్గ సభ్యులు రాములు, నాయకులు రాజారాం, హనుమండ్లు, రాజు జలపతి తదితరులు పాల్గొన్నారు.



## వర్షాకాలం నీరు నిలువకుండా తగిన చర్యలను చేపట్టాలి

### -డైరెక్టర్(ఈఅండ్‌ఎం) డి.సత్యనారాయణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఉపరితల గనులలో వర్షాకాలం నీరు నిలువకుండా తగిన చర్యలను చేపట్టాలని, అందుకు కావల సిన ప్రణాళికలను రూపొం దించు కోవాలని డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్)డి. సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఆయన ఆర్జీ-3 డివిజన్ లోని ఓసిపి -1, ఓసిపి -2 ఉపరితల గనులను సందర్శించారు. ముందుగా ఓసిపి-1 కార్యాలయం నందు ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు తో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి యంత్రాల పనితీరు, పరికరాలు,పంపులు మొదలైన అంశాలపై చర్చించారు. అనంతరం వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. తర్వాత ఓసీపీ-2 ఉపరితల గని వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ఉపరితల గనులలో నీరు నిలవకుండా తగిన చర్యలను ఇప్పటినుండే చేపట్టాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకొని నీరు నిలవకుండా ఉండడానికి కావలసిన పంపులను ఏర్పాటు చేసుకోవాలని, డీజిల్ వినియోగాన్ని నియంత్రించడానికి తగిన చర్యలను చేపట్టాలని, యంత్రాల విడిభాగాల కొరతతో ఏ యంత్రం కూడా ఆగ కూడదని ఎప్పటికప్పుడు యంత్రాలకు మరమ్మత్తు చేసి అందుబాటులో ఉండేలా చూడాలని, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధాకృష్ణ, ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, డీజీఎం(ఇ%డ%ఎం) కార్పొరేట్ కె.వి.రావు, ఐఈడీ డీజీఎం కాళెపు చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్. శ్రీనివాస్, ఎం. నాగరాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కెవి రామారావు, సర్వే అధికారులు యాదం శెట్టి, జి.ఎల్.రాజు లతో పాటు ప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు అన్నదానం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్.**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని హరిహర దేవాలయములో గురువారం హనుమాన్ మాల ధారణ భక్తులకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు ఆలయంలో ఆంజనేయ స్వామి పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఓరుగంటి కొమురయ్య గౌడ్, మాదాసు సతీష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, నాయకులు సబ్బని రాజమల్లు, శివరామకృష్ణ, ఏనగంటి రవి, కటుకూరి రాజిరెడ్డి, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెంట్లకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలి

### - రాష్ట్ర అధ్యక్షులు వనమాల సత్యం

**సూర్య పెద్దపల్లి టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం పేపర్ ఏజెంట్లను గుర్తించి సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర అధ్యక్షులు వనమాల సత్యం పిలుపునిచ్చారు. పెద్దపెల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ సమావేశం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు దొడ్డి రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంకు వనమాల సత్య%శీ%, గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిస్ట్రిబ్యూటర్ల కోసం ప్రమాద బీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించి సబ్సిడీపై ఎలక్ట్రికల్ టూ వీలర్స్ వాహనాలను అందించాలని కోరా రు .ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి ముస్తఫా కోశాధికారి మార్త రాజు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు , సాబీర్ పాష రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవల రాజేష్, లక్ష్మీనా రాయణ, రవీందర్ గౌడ్, రాజేంద్రప్రసాద్, అశోక్ శ్రీనివాస్ , సంతోష్, రాజు, రవి, సతీష్ కుమారులు ఉన్నారు

## ఉపాధి హామీ కూలీలను పట్టించుకోని మండల అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను మండల అధికారులు పట్టించుకోవడం లేదని మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆరోపించారు. మండలం లో కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు సరియైన సదుపాయాలు లేక పోవడం బాధాకరమని, ఒకపక్క ఎండ 45 నుంచి 48 వరకు డిగ్రీల సూర్యుడు భగభగ మండుతుంటే వందల మంది మహిళలు కూలీలు ఉపాధి హామీ పనులు చేస్తుంటే వారికి అక్కడ మంచినీళ్ల సౌకర్యం కానీ గ్లూకోజ్ పౌడర్ ప్యాకెట్స్ కానీ లేక పోవడం, అధికారులు ఇప్పటివరకు ఉపాధి హామీ పనులను సందర్శించకపోవడం బాధాకరమని అన్నారు. మండలం లో ఫీల్డ్ అసిస్టెంట్లు కేవలం పని చూపెట్టి వారి దగ్గర ఉండటం లేదని, వారికి ఏదైనా ప్రమాదం జరిగితే ఎండ దెబ్బ తగిలి పడిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. వారికి అన్ని సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత అధికారుల పైన మరియు కార్యదర్శుల పై ఉంటుందని, మండల అధికారులు కేవలం ఆఫీసులకే పరిమితం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటనరి కాలనీ పట్టణ శాఖ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# త్వరితగతిన పాఠ్యపుస్తకాలను మండల పాయింట్లకు తరలించాలి.....

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - అప్పన్నపేట పాఠశాలలోని పాఠ్య పుస్తకాల గోడౌన్ ను తనిఖీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పాఠ్యపుస్తకలను గోడౌన్ నుంచి త్వరితగతిన మండల పాయింట్లకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పాఠ్యపుస్తకాల గోడౌన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలో చదివె విద్యార్థుల కోసం జిల్లాకు చేరుకున్న 2 లక్షల 40 వేలకు పైగా పాఠ్య పుస్తకాలను పరిశీలించారు పాఠ్య పుస్తకాల గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్, ప్రతి విద్యార్థికి పాఠశాల పున: ప్రారంభించే రోజు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, పాఠశాల ఏకరూప దుస్తులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాకు చేరుకున్న 2 లక్షల 40 వేలకు పైగా పాఠ్య



పుస్తకాలను త్వరితగతిన మండల పాయింట్లకు అందజెయాలని మండల పాయింట్ల నుంచి ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన మేర పాఠ్యపుస్తకాలు సకాలంలో అందేలా పక్కాకార్యాచరణ రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ హమాలీలతో కలిసి పాఠ్య పుస్తకాలను వాహనంలోకి ఎక్కించి, సజావుగా తరలించాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 60 వేల పాఠశాల ఏకరూప దుస్తులు స్వశక్తి మహిళా సంఘాల చే తయారు చేయించి పంపిణీ చేయాలని, పాఠశాల ఏకరూప దుస్తుల కుట్టు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి త్వరితగతిన డెలివరీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ అనుభవం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే మంచి విద్య బోధన అందజేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత విద్య, ఉచితంగా స్కూల్ యూనిఫామ్, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజన పథకం అందజేస్తున్నామని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపాలని ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, డి.ఆర్.డి.ఓ రవీందర్, జిల్లా పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డా. పి.ఎమ్ షేక్, ఎంఈఓ సురేందర్,హెడ్ మాస్టర్ ఎస్ పురుషోత్తం, పాఠశాల ఇంచార్జ్ బి.రామేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## - న్యాయ విజ్ఞాన సదస్సులతోనే చట్టాలపై అవగాహన

## - న్యాయమూర్తి శ్యాం ప్రసాద్

**సూర్య ధర్మపురి:**



ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ధర్మపురి న్యాయమూర్తి శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. ధర్మపురి మండలంలోని నేరెళ్ళలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ధర్మపురి కోర్టు ఆధ్వర్యంలో మండలంలోని నేరెళ్ల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ స్థాస్థానిక న్యాయవాది బార్ అసోసియేషన్ కోశాధికారి జాజాల రమేష్ గ్రామస్థులతో కలిసి వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్యాం ప్రసాద్ వివిధ కేసుల గురుంచి అవగాహన కల్పించారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడం అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. చట్టం అనేది అందరికి సమానమే అని తెలిపారు. యేండ్ల కొద్ది కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను రాజీమార్గం ద్వారా ఒకే రోజులో సత్వరమే లోక అదాలత్ లో పరిష్కరించుకోవచ్చునని సూచించారు. గ్రామంలో వ్యవసాయం చేస్తున్న రైతులు, శ్రమను నమ్ముకునే వారు ఎక్కువ ఉన్నారనీ తెలిసింది కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనడం అభినందనీయమన్నారు నేరెళ్ల సాంబశివుని ఆశీస్సులతో అందరికి మంచి జరగాలని, మంచి మనస్సుతో అలోచించి స్వార్థం అనేదాన్ని పక్కన పెట్టి ఒక్కరికి ఒకరు సహాయం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జాజాల రమేష్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్, ఎస్సై ఉదయ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రౌతు రాజేష్, ఉపాధ్యక్షుడు రామడుగు రాజేష్ జనరల్ సెక్రెటరీ బందెల రమేష్, సెక్రెటరీ మామిడాల శ్రీకాంత్, కోశాధికారి జాజాల రమేష్, క్రీడా సెక్రెటరీ బత్తిని ఇంద్రకరణ్ సుంకె రాజు, ఎంపీటీసీ రెడ్డవేణి సత్యం మాజీ సర్పంచ్ పలిగిరి సత్యం, నేతలు కాసారపు బలగౌడ్ పంచాయతి కార్యదర్శి మల్లారెడ్డి, వివిధ కుల సంఘాల నేతలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఈఓ రమాదేవి

**సూర్య, వేములవాడ**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఈఓ.ఎల్. రమాదేవి గురువారం వేములవాడ రాజన్న ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కు చెల్లించుకున్నారు.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి కళ్యాణ మండపంలో వేదోక్త ఆశీర్వచనం చేయగా,ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ లడ్డూప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా రాజన్న ఆలయ ఈఓ రామకృష్ణ కు భద్రాచల శ్రీ రామచంద్ర స్వామి వారి ప్రసాదాన్ని ఈఓ ఎల్ రమాదేవి అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు,ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్,వరి నర్సయ్య,ఆలయ ఇన్స్పెక్టర్ సంకెపల్లి పవన్,సీసీ ఎడ్ల శివసాయి,తదితరులు ఉన్నారు.

# ప్రజల స్వేచ్ఛ వాతావరణం కు భగ్నం కలిగిస్తే కఠిన చర్యలు

## -ఆర్ఐ రాజబాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రజల స్వేచ్ఛ వాతావరణం కు ఆటంకం కల్పిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని రామగిరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పొట్ట రాజబాబు అన్నారు. గురువారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాలతో సివిల్ రైట్స్ డే ను నిర్వహించారు. ప్రభుత్వం ప్రజలకు అనేక హక్కులు కల్పించిందన్నారు. ఆ హక్కులను ఎవరైనా ఆటంకపరిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు విధించే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. గతంలో గ్రామాల్లో అంటరానితనం ఉండేదని,హెటల్ లో రెండు గ్లాసుల విధానం ఉండేదని, ఇంకా అనేక రకాల ఇబ్బందులకు గ్రామాల్లో గురి చేసే వారిని ఆయన అన్నారు. ప్రస్తుతం అటువంటి చర్యలు ఎక్కడ కానా రావడం లేదని, ఎక్కడైనా ఇటువంటి చర్యలు కానవస్తే పోలీస్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమము హెచ్ డబ్ల్యు ఓ ఎస్ సంతోష్ ఆధ్వర్యంలో జరగగా, పోలీస్ వీపీఓ చిప్ప సదానందం, అంబేద్కర్ సంఘం నాయకులు బూడిద సమ్మయ్య మేకల సురేష్ రామగిరి రమేష్ సంతోష్, సూపర్వైజర్ కళావతి, ఏఎన్ఎం మన్నాల రాణి, సి.ఆర్.పి మట్ట.మమత,విఓఏ సునీత, ఆశా వర్కర్ తులసి,కారోబార్ సంధ్య రాణి పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య ఎండపల్లి**

మండలం లోని అంబారి పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మాత్యులు శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 50వేల విలువగల బెడ్ తో పాటు ఆక్సిజన్ వైద్య పరికరాలు అందజేయడం జరిగింది సందర్భంగా యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు మరియు రాష్ట్ర నాయకులు ఎలుక భగవాన్ మాట్లాడుతూ సామాజిక సేవా రంగంలో కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ సేవలు మరువలేనివని అలాగే నేడు పుట్టినరోజు జరుపుకుంటున్నటువంటి మంత్రి శ్రీధర్ బాబు మరిన్ని ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని మనసారా కోరుకుంటున్నామని అలాగే అంబారీ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కొలుముల దామోదర్ ఫౌండేషన్ 50000 వైద్య పరికరాలు ఇవ్వడం గొప్ప శుభ పరిణామమని తెలిపారు, ఈ కార్యక్రమంలో కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు యాదవ్, యాదవ మాసభ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు యాదవ్, యాదవ మాసభ రాష్ట్ర నాయకుడు ఎలుక భగవాన్ యాదవ్, జాడి రాజేశం, తనుగుల సత్యనారాయణ గౌడ్, ఎలుక శంకరయ్య, అల్లే శ్రీను, సముద్రాల రమేష్ గుప్తా, దుంపటి చంద్రయ్య, మారుతి, ప్రవీణ్,వెలిచాల సతీష్ తాటికొండ వెంకట్రావు,కోమటిపల్లి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలి

## - అదనపు కలెక్టర్ దివాకర

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణాన్ని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జగిత్యాల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దివాకర అధికారులను ఆదేశించారు. గురువారం సారంగాపూర్ మండలంలోని లచ్చక్కపేట, నాగునూరు గ్రామాల మండల ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్ష పాఠశాల పనుల ప్రగతిని పరిశీలించడం జరిగింది. మండలంలో గుర్తించబడిన 10 పాఠశాలలో నిర్మాణ పనులను 31వ తారీఖు వరకు పూర్తి చేయాల్సిందిగా ఆదేశించినారు. పాఠశాలకు కావాల్సిన అన్ని వసతులు కల్పించాల్సిందిగా పనులలో నాణ్యత ఉండేటట్లుగా ఆదేశించడం జరిగినది. కార్యక్రమములో పంచాయతీ రాజ్ ఈ ఈ, డిప్యూటీ ఈ ఈ, ఏ ఈ,ఎంపిడిఓ, ఎంపీఓ, కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ వెల్ఫేర్ సభ్యులు

**సూర్య జగిత్యాల**



అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు మెడపట్ల లక్ష్మీరాజ్యం ఈనెల 25న రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను జగిత్యాల రూరల్ మండలం గుల్ల పేటలో గురువారం జగిత్యాల జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అంబేద్కర్ సేవాసమితి సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీరాజ్యం దేశ విదేశాలలో అంబేద్కర్ సేవా సమితి సభ్యులకు చేసిన సేవలను కొనియార్డు ఆయన మరణం దళిత జాతికి తీరనిలోటని అన్నారు ఆయన ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాయితి శంకర్,ఉపాధ్యక్షులు కాయితి శ్రీనివాస్ ,అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు నక్క విజయ్ కుమార్, మాజీ సర్పంచ్,నల్ల శ్యామ్, సైదల విజయ్ ,స్థానిక నాయకులు మెడపట్ల చంద్రయ్య మానాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య ఇబ్రహీంపట్నం**



రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో టీపీసీసీ డెలికేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు మగ్గం నంద కిషోర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్, ఎంపీటీసీ తిమ్మని రాములు, కొడిమ్యాల దీపక్ రాజ్, సాగర్, సునీత్, ,ముత్యం రెడ్డి, కనుక దినేష్, ముక్కెర శ్రీనివాస్, బాస సాయన్న,దినేష్ రెడ్డి ,విగ్నేష్ రెడ్డి,నలిమేల శ్రీనివాస్,గడసంద పరమేష్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య ధర్మపురి:**

రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక నంది కూడలిలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వారి దేవాలయంలో శ్రీధర్ బాబు పేరు మీద అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నంది కూడలిలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు ఆశెట్టి శ్రీనివాస్ సీపతి సత్యనారాయణ రఫీ యోద్దీన్, శ్రీనివాస్, సుముఖ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగరేణి అధికారిని మోసం చేసిన నిందుతుల అరెస్ట్

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఓ అధికారిని మోసం చేసిన కుటుంబ సభ్యులను గురువారం స్థానిక వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు పంపించారు. వివరాల్లోకి వెళ్తే నాలుగు సంవత్సరాల క్రితం సదరు అధికారి మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న సమయంలో మంచిర్యాల పట్టణం రాంనగర్ ఏరియాలోని రాయల భవానీ రెడ్డి అలియాస్ భవాని, రాయల శ్రీలత లతో పరిచయం ఏర్పడింది. భవాని తన తండ్రి పదవీ విరమణ బెనిఫిట్స్ కోసం తరచుగా ఆ అధికారి ఇంటికి ఇద్దరు వెళ్తూ ఉండేవారు. ఈ సమయంలో వారి మధ్య పరిచయం ఏర్పడడం, ఆ పరిచయం కాస్త ఒకరినొకరు సహాయం చేసుకునే వరకు వెళ్లింది. ఇక్కడి వరకు బాగానే ఉంది కానీ ఆ మహిళలు వారి కుటుంబ సభ్యులు ఒక పథకం ప్రకారం సదరు అధికారిని



బెదిరించి పెద్ద మొత్తంలో డబ్బులు రాబట్టాలని చూశారు. దీంతో ముందుగా భవాని సదరు అధికారి వద్దకు వెళ్లి మాట్లాడుతుండగా ఆమెతో చెడుగా ప్రవర్తిస్తున్నాడంటూ అధికారి గొంతు పై కత్తిపెట్టి భవాని కుటుంబ సభ్యులు అతన్ని బెదిరించి నాలుగు సెల్ ఫోన్లు, 9 తులాల బంగారు ఆభరణాలు, అధికారి మొబైల్ నుండి రూ.1,90,000 ఫోన్ పే ద్వారా పంపించుకొని, రూ.20 లక్షల విలువగల ఖాళీ చెక్కు మీద సంతకం చేయించుకుని అక్కడి నుండి పారిపోయారూ. అనంతరం నేరస్తులు అట్టి బంగారం, సెల్ ఫోన్ లను అమ్మడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు చాక చక్యముగా అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి బంగారం, సెల్ఫోన్ లు నగదు రికవరీ చేసి రిమాండ్ కు తరలించారు. ఇట్టి నేరానికి పాల్పడిన భవాని కుటుంబ సభ్యులు రాయల వెంకటేశ్వర్లు, రాయల శ్రీలత పై ఖమ్మం జిల్లా ఖానాపూర్ హవేలీ మండలంలో బొమ్మ తుపాకీ పెట్టి బెదిరించి డబ్బులు వసూలు చేసిన కేసు, పలు భూవివాదాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇట్టి కేసు ను సవాలుగా తీసుకున్న పోలీసులు రామగుండం పోలీస్ కమిషనర్, పెద్దపల్లి డీసీపీ అదేశాలతో గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ప్రత్యేక శ్రద్ధతో స్థానిక వన్ టౌన్ పోలీసులు మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి టెక్నికల్ గా, స్థానిక సమాచారంతో నేరస్తులను పట్టుకున్నారు.

## కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-డైరెక్టర్(పా)ఎన్.వి.కె. శ్రీనివాస్ కి వినతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డైరెక్టర్ (పా) ఎన్.వి.కె. శ్రీనివాస్ కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టు కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు వివరించడం జరిగింది. సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాలలో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, ఈ కార్మికులకు సింగరేణి కంపెనీ కోల్ సెక్టార్ సిస్టం కానీ, ఫ్యాక్టరీ యాక్ట్ సిస్టం కానీ పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం వల్ల సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధంగా రావాల్సిన హక్కులు, సౌకర్యాలు అమలు కాకపోవడంతో ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, శ్రమను సింగరేణి యాజమాన్యం దోచుకుంటుందన్నారు. కోల్ ఇండియాలో జనవరి 2013 నుంచి హై పవర్ కమిటీ వేతనాలు కోల్ ఇండియా లో అమలు అవుతున్నాయి కానీ సింగరేణి యాజమాన్యం అమలు చేయడం లేదని, కనుక ఇప్పటికైనా హై పవర్ కమిటీ వేతనాలు సింగరేణిలో ని అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయాలని, ఫ్యాక్టరీ యాక్ట్ ప్రకారం చూస్తే రామగుండం లోని ఎన్టీపీసీ లాంటి పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ సర్వీస్ పే, లీవులు, పండగ మాస్టర్, ఓ.టి చేస్తే డబ్బులు మాస్టర్, క్యాంటీన్, అలవెన్స్, డస్ట్ అలవెన్స్, ట్రావెలింగ్ అలవెన్స్, స్పెషల్ అలవెన్స్, లాంటివి అమలవుతున్నాయి. కావున వాటిపైన పరిశీలన చేసి సింగరేణి లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కూడా అమలు చేయాలని, ప్రతి కార్మికుని కుటుంబానికి ఉచిత వైద్యం ఇన్ పేషెంట్ అవకాశం కల్పించాలని, ప్రతి కార్మికునికి 50 లక్షలు ఇన్సూరెన్స్ చేయించాలని, ప్రతి డిపార్ట్మెంట్ లో చదువుతో నిమిత్తం లేకుండా సీనియార్టీ ప్రకారం డెసిగ్నేషన్ మార్చాలని, సింగరేణి నర్సరీలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీవో ప్రకారం కనీస వేతనాలు బ్యాంకు ద్వారా చెల్లించాలని, సిఎంపిఎఫ్, ఇన్సూరెన్స్, బోనస్, తదితర చట్టబద్ధ హక్కులను అమలు చేయాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**- క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంలో ఎస్సై సిహెచ్ శ్రీకాంత్**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని క్రీడలపై ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ యువకులు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని అన్నారు స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ గ్రామంలో క్రీడా మైదానం లేక యువత క్రీడలకు దూరమవుతుందని గమనించి అధికారులు నాయకులు క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసి క్రీడల సౌకర్యాలు కల్పించుటకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ శ్రీనివాస్ బాసట్టి భాస్కర్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మోతే బాబు యాకూబ్ నిశాంత్ మార్త రాజు లింగాల నితిన్ సృజను క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద హనుమాన్ జయంతి కి భారీ ఏర్పాట్లు

**సూర్య ధర్మపురి:**



జూన్ 1న జరుగనున్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తులకు భారీ ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని వేలాదిగా తరలిరానున్న భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ముందు, గోదావరి నదిలో చలువ పందిళ్ళు, టెంట్లు అలాగే భక్తుల సౌకర్యార్థం తొందరగా వెళ్లడానికి గాను ప్రదాన దేవాలయములో ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. వేసవికాలం చేత భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ముందు , ప్రసాదం కౌంటర్ వద్ద, యమధర్మరాజు వారి ఆలయం వద్ద మినరల్ వాటర్ (కూల్ క్యాన్స్), ప్రతి రోజు భక్తులు మంచినీరు తాగటానికి గాను పర్మినెంట్ గా దేవస్థానం లోపల గల రాజగోపురముల మద్యలో, ప్రదాన దేవాలయం ఔట్ గేట్ వద్ద , శ్రీ ఉగ్ర నారసింహ స్వామి దేవస్థానం ముందు వాటర్ కూలర్లు ఏర్పాటు చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరిమర్శించిన మాజీ మంత్రి

**సూర్య ఎండపల్లి**



మండలం లోని మారేడుపల్లి గ్రామానికి చెందిన తనుగుల రామయ్య గత వారం రోజుల క్రితం పాలకుర్తి మండల పరిధిలోని వేంనూర్ గ్రామంలో స్కూల్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో మారేడుపల్లి గ్రామానికి చెందిన తనుగుల రామయ్య, కొద్ది రోజుల క్రితం మృతి చెందగా. విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం రోజున రామయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రాగఢ సానుభూతిని జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గంధం లక్ష్మీనారాయణ, అల్లముల శంకరమ్మ ,బొమ్మగాని మొగిలి, సింగల్ విండో డైరెక్టర్ చిలుముల కృష్ణ మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బొల్లం మల్లేశం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము సంజీవ్ గంధం తిరుపతి మండల అధ్యక్షులు సింహాచల జగన్ దుర్గం కృష్ణ ఆకి రెడ్డి, రామయ్య తనుగుల పెద్ద లచ్చయ్య అల్లముల్ల పవయ్య చీమల కనకయ్య ముంజ మొగిలి బింగి సతీష్ ధోని పెల్లి హనుమంతు గొర్రె చంద్రయ్య ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీ టెక్నికల్ లో సత్తా చాటిన కోరుట్ల యువకుడు

**సూర్య కోరుట్ల అర్బన్**



ఇండియన్ ఆర్మీ టెక్నికల్,జీడి రిజల్ట్ ఈరోజు ప్రకటించడంతో ఇండియన్ ఆర్మీ టెక్నికల్ విభాగంలో తెలంగాణలో 25 మంది యువకులు అర్హత పొందటంతో అందులో కోరుట్ల పట్టణానికి చెందిన మహమ్మద్ అనాస్ ఇండియన్ ఆర్మీ టెక్నికల్ విభాగంలో సెలెక్ట్ అయ్యాడు. అనాస్ తండ్రి మహ్మద్ రఫీ కోరుట్ల పాలిటెక్నిక్ కళశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఆర్మీ టెక్నికల్ విభాగంలో కోరుట్ల యువకుడు అర్హత సాధించడంతో పలువురు అభినందనలు తెలిపారు.

## బీడీ టేకేదారుల సమస్యల పరిష్కారం కొరకు చర్చలు

**సూర్య కోరుట్ల అర్బన్**



ఈ నెల 31న బీడీ టేకేదారుల కమిషన్ రేటు, ఇతర సమస్యల పరిష్కారం కొరకు రెండో విడత చర్చలు బీడీ యజమానుల సంఘం ప్రతినిధులతో నిజాంబాద్ లోని నిఖిల్ సాయి ఇంటర్నేషనల్ హెూటల్లో సమావేశం 11 గంటలకు జరుగనుంది. ఇట్టి సమావేశంలో బీడీ టేకేదారుల కమిషన్ రేటు ఈనెల 20న జరిగింది అట్టి సమావేశంలో చర్చలు కొనసాగించగా 18 రూపాయల కమిషన్ పై నాలుగు రూపాయలు పెంచుటకు సానుకూలంగా ముందుకు వచ్చారు.ఈ యొక్క కమిషన్ నేటి మార్కెట్లో పెరుగుతున్న ధరలకు పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయిన సందర్భంగా పెంచాలని కోరిన హిమట తెలంగాణ జిల్లాలోని మేనేజ్మెంట్ పది రోజుల గడువు కావాలని మా యొక్క పై యజమానులతో చర్చించిన పిమాట ఒప్పందం కుదురుచుకుంటామని తెలపడంతో ఇప్పటికీ వాయిదా పడింది. దీనిని చర్చించి అందరికి అనుకూలంగా ఉండే విధంగా ఒప్పందం చేసుకొనుటకు ఈ నెల 31న చర్చలు మరోసారి కొనసాగుతున్నాయిఈ చర్చల్లో సానుకూలంగా యజమానులు స్పందిస్తారని ఆశతో ఎదురుచూస్తున్నాం అని అన్నారు.

## అయ్యప్ప దేవాలయానికి విరాళం

**సూర్య కోరుట్ల అర్బన్**



సుమారు 50 లక్షల వ్యయంతో నిర్మించబోయే అయ్యప్ప దేవాలయం నూతన అభివృద్ధి పనులు ఆలయ రక్షణకై ప్రహారీ గోడ, సిబ్బందికి, స్వాములకు వసతి గృహాల నిర్మాణాలకు గాను విరాళాల సేకరణలో భాగంగా అయ్యప్ప దేవాలయ కమిటీ సహాయ కార్యదర్శి, శ్రీరామ్ చిట్ ఫండ్ డెవలప్మెంట్ ఆఫీసర్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్, సీనియర్ గురుస్వామి కాసు క్రాంతి కుమార్-పావనలక్ష్మి దంపతులు రూ. 51,000/-లు సమర్పించారు.ఆలయ అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు రూ. 8,18,928/- లు చందాలు సేకరించడం జరిగింది.అభివృద్ధి పనులకు మీరూ తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నామని ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి ,కార్యవర్గం కోరారు.

## విత్తనాలు సమకూర్చడంలో ప్రభుత్వం విఫలం

**సూర్య,రాయికల్**

ఖరీఫ్ సీజన్ వచ్చినప్పటికీ రైతులకు సరిపడా పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలు అందుబాటులో ఉంచకపోవడం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం అని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోగినిపల్లి తిరుపతి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీం కాలం ప్రారంభమై రైతులు పంట పొలాలు దేశంలో సిద్ధమవుతున్న ప్రస్తుతానికి రైతులకు సరిపడా పచ్చిరొట్ట జీలుగు విత్తనాలు అందుబాటులో ఉంచకపోవడం అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వాన్ని లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నదని చాలా గ్రామాల్లో మండలాల్లో జిలుగు విత్తనాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.గత బిఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు సీజన్ ప్రారంభం గాక ముందే,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విత్తనాలను సమకూర్చడం జరిగిందని ఆయన అన్నారు.ప్రస్తుతం రైతులకు విత్తనాలు సమకూర్చడంలో అటు ప్రభుత్వం ఇటు అధికారులు నిర్లక్ష్యం వహించడం,రాష్ట్ర ప్రభుత్వంకు రైతుల పట్ల వున్న వైఖరికి నిదర్శమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రైతు నాయకులు మోహన్ రావు,బుచ్చన్న,తుం రెడ్డి, మల్లేశం, రాజారెడ్డి, లాల్చావుల రాజన్న, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న వెలిచాల

**వేములవాడ రాజన్నకు రూ.10 లక్షల విరాళం అందజేత**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణలోనే ప్రసిద్ధ శైవ పుణ్యక్షేత్రం,దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు రూ.10లక్షల విరాళాన్ని అందించారు.కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసి ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాల యాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా తాను రాజన్న ఆలయానికి ఉడతా భక్తిగా రూ.10 లక్షల విరాళాన్ని అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు బుధవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి, ఆలయ అధికారులకు రూ.10 లక్షల విలువగల చెక్కును విరాళంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆలయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# హిందూ ధర్మం, జాతీయ వాదం కోసం సాగే ఏకైక మహిళా సంస్థ రాష్ట్ర సేవికా సమితి

## - తెలంగాణ ప్రాంత కార్యవాహిక మాననీయ శ్రీపాద రాధ

**సూర్య తిమ్మాపూర్**

మహిళలు కుటుంబానికే కాకుండా సమాజానికి, దేశానికి కూడా స్ఫూర్తిదాయక శక్తిగా ఉండి వారిని స్వశక్తులు ,ఆత్మనిర్భరాలుగా చేసి దేశాన్ని తేజోవంతం చేయాలనే లక్ష్యంతో , హిందూ ధర్మం , జాతీయ వాదంతో ముందుకు కొనసాగే ఏకైక మహిళా సంస్థ రాష్ట్ర సేవికా సమితి అని తెలంగాణ ప్రాంత కార్య వాహిక మాననీయ శ్రీపాద రాధ తెలిపారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ లోని ప్రభుత్వ డైట్ కళాశాలలో గురువారం రాష్ట్ర సేవికా సమితి ప్రబోధ్ ద్వితీయ సంవత్సర శిక్షావర్గ (ముగింపు) సమారోప్ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆమె



మాట్లాడుతూ ప్రధానంగా రాష్ట్ర సేవికా సమితి సానుకూల సామాజిక సంస్కరణ ల కోసం కృషి చేస్తు, సమాజంలో హిందూ మహిళల పాత్ర పై దృష్టి సారిస్తుందన్నారు. సమితి లోని సభ్యులకు (మాతృత్వం ) (సమర్థత సామాజిక క్రియాశీలత) (నాయకత్వం) అనే మూడు ఆదర్శాలను ప్రధానంగా బోధిస్తుందన్నారు . స్త్రీ శక్తి ఆరాధన ప్రబలంగా ఉన్న అరుదైన సంస్కృతుల్లో భారత్ ఒకటన్నారు. మహాలక్ష్మి , మహా సరస్వతి , మహాదుర్గలను , పవిత్రమైన గంగను , పవిత్రమైన ఆవును పూజించాలని మన సంస్కృతి నేర్పుతుందన్నారు. దేశాన్ని మాతృభూమిగా ప్రేమగా సంబోధిస్తామన్నారు. స్త్రీలందరూ సంఘంలో సానుకూల మార్పును సృష్టించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటారని సమితి విశ్వసిస్తుందన్నారు. సమాజంలో మాతృ శక్తికి తగిన ప్రాముఖ్యత , గౌరవం లభించినప్పుడే దేశం పూర్తి సామర్థ్యాన్ని, ప్రాచీన వైభవాన్ని సాధిస్తుందన్నారు. ముఖ్య అతిథి ప్రముఖ న్యూట్రిషన్, డైటిషన్,ఫిట్ నెస్



ట్రేట్నర్ దీప్తి మాట్లాడుతూ రాష్ట్ర సేవికాసమితి చేపట్టిన శిక్షణ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా శారీరక్, మానసిక, భౌతిక వికాసం జరగాలనే ఉద్దేశంతో జరిగిన 15 రోజులు శిక్షణ కార్యక్రమం మహిళల జీవితాలకు మార్గదర్శనంల నిలుస్తాయన్నారు. అలాగే సమాజంలో సానుకూలమైన దృక్పథంతో కూడుకున్న దేశభక్తిని నెలకొల్పాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. భారతీయులందరూ సక్రమంగా వారి బాధ్యతలను నిర్వర్తించడమే అసలైన దేశభక్తి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సమితి తెలంగాణ ప్రాంత కార్యకారిణి జానకి , సింధు దీదీ, ప్రొద్దుటూరి రూప, లెక్కల రమ, గుదిమెల్ల అనిత, జిల్లా, నగర కార్యకారిణిబూర్లవిజయలక్ష్మి,జయప్రద, కవిత,మానస నాతోపాటు పలు జిల్లాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రణవ్ కు వ్యతిరేకంగా ఆరోపణలు చేస్తే క్షమించేది లేదు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గానికి ఇంచార్జీగా వ్యవహరిస్తున్న వొడితల ప్రణవ్ బాబు నాయకత్వంలోనే నాయకులు, కార్యకర్తలు పని చేయాలని, క్రమశిక్షణతో పార్టీ కోసం కష్టపడితే పదవులు అవే వస్తాయని, ఆయనకు వ్యతిరేకంగా ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకల తిరుపతి, కొలిపాక శంకర్ లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ కు వొడితల ప్రణవ్ బాబు ఆపత్కాలంలో నియోజకవర్గ పార్టీ బాధ్యతలు స్వీకరించడం ఆయనకు కత్తి మీద సాము లాంటిదేనన్నారు. గతంలో జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ ఎప్పుడు చెప్పుకోదగ్గ ఓట్లు పొందలేదని అన్నారు. ఆ ఎన్నికల్లో ఎదురైన పరాభవం బయటకు చెప్పుకోలేక చాలా మంది కార్యకర్తలు మనోవేదనను అనుభవించారని అన్నారు. మొన్నటి శాసన సభ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 56 వేల ఓట్లు ప్రణవ్ బాబు సాధించారని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం పెరిగిన నేపథ్యంలో కొంత మంది ప్రణవ్ బాబుకు వ్యతిరేకంగా మాట్లాడడం సరికాదన్నారు. అతడిని శాశ్వతంగా పార్టీ నుండి బహిష్కరించాలని అన్నారు. ప్రణవ్ నాయకత్వంలో పనిచేయాలని తపన పడే వారికే పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, అలాంటి వారికే పార్టీ పరమైన పదవులు లభించే అవకాశం ఉంటుందని అన్నారు. పాత, కొత్త నాయకులందరూ జిల్లా, నియోజకవర్గ ఇంచార్జీలను గౌరవించాలని, ఎలాంటి పదవులు తెచ్చుకున్న ఇంచార్జీల ఆదేశాలతో పని చేయాలని వారు అన్నారు.

## నూతన 33/11 కెవి లైన్ పనుల అధికారుల పరిశీలన

**సూర్య, హుజురాబాద్ రూరల్:**

హుజురాబాద్ డివిజన్ లో గల వెంకట్రావుపల్లె సబ్ స్టేషన్ కు మరొక 33/11 కెవి, బేతిగల్ సబ్ స్టేషన్ నుండి 67 లక్షలతో నూతన లైన్ పనులు గురువారం ట్రాన్స్ కో సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన లైన్ ద్వారా విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు లేకుండా విద్యుత్తును అందించవచ్చని అన్నారు. ప్రత్యామ్నాయంగా నూతన లైను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ నూతన లైన్ ఏర్పాటు వలన వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డివిజనల్ ఇంజనీర్ ఎస్. లక్ష్మారెడ్డి, హుజురాబాద్ ఏడి ఈపి శ్రీనివాస్, హుజురాబాద్ రూరల్ ఏఈ డి. రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.



## కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

### - సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రవి యాదవ్

**సూర్య, వీణవంక**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రవి యాదవ్ అన్నారు. వీణవంక మండలం ఎలబాక గ్రామంలోని హమాలీ వర్కర్స్ యూనియన్, ఉపాధి కూలీల ఆధ్వర్యములో గురువారం సిఐటియు 54 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ కార్మికవర్గ హక్కులకై రాజీలేని పోరాటాలు నిర్వహించడానికి, రివిజనిస్ట్ పోకడలకు వ్యతిరేకంగా ఐక్యత పోరాటం నినాదంగా 1970 లో సిఐటియు ఆవిర్భవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లెపు సంపత్ రెడ్డి, బండి ఐలయ్య, అరుకాల సదయ్య, నల్లగోని తిరుపతి, తెడ్ల కుమార్, పిల్లి అంజితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలవాలని కరీంనగర్ నుండి కొండగట్టుకు పాదయాత్ర చేపట్టిన బిజెపి నేతలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో మళ్ళీ ఎంపీగా గెలవాలని కోరుతూ గురువారం సాయంత్రం కరీంనగర్ కు చెందిన బిజెపి నేతలు తోట అనిల్, శ్రీరాముల శ్రీకాంత్ ఆధ్వర్యంలో 25 మంది కార్యకర్తలు కరీంనగర్ మారుతీనగర్ చౌరస్తా నుండి కొండగట్టు వరకు పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా తోట అనిల్, శ్రీరాముల శ్రీకాంత్ మాట్లాడుతూ దేశానికి మోదీ, కరీంనగర్ కు బండి సంజయ్ సేవలు ఎంతో అవసరం అన్నారు. ఎంపీగా బండి సంజయ్ కుమార్ సుమారు 12 వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారని కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేశారన్నారు. తిరిగి రెండోసారి ఎంపీగా బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలవాలని కొండగట్టు అంజనేయ స్వామి సన్నిధికి పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మారుతి చౌరస్తా నుండి ప్రారంభమైన యాత్ర కొండగట్టు వరకు సాగుతుందని, దేవాలయంలోఅంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

## ఆలయ ఉద్యోగి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఈఓ రామకృష్ణ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రాజన్న ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఎన్. వేంకటేశం అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో సదరు ఉద్యోగి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను గురువారం ఆలయ ఈఓ రామకృష్ణ ఉద్యోగులతో కలసి పరామర్శించారు. వీరి వెంట ఏఈఓ నవీన్, శివ,శ్రీనివాస్,హరిహరనాథ్ ఉన్నారు.

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

**సూర్యకోనరావుపేట**

కుటుంబ సభ్యుల అనారోగ్యంతో పాటు ఆర్థిక సమస్యలకు కలత చెంది ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో గురువారం జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కోనరావుపేట గ్రామానికి చెందిన కులకాని కాశయ్య సరళ దంపతుల కుమారుడు కొలకాని నవీన్ (19) ఇంటర్ పూర్తి చేసి డిగ్రీ చదువు మధ్యలోనే ఆపి ఇంటివద్దనే ఖాళీగా ఉంటున్నాడు. నవీన్ తల్లి కళ్ళు కనిపించకపోవడంతో కొన్ని నెలల క్రితం తండ్రి మరో పెళ్లి చేసుకున్నాడు. ఈ క్రమంలో నవీన్ నానమ్మ తాతల వద్ద ఉంటున్నాడు.. తల్లి అందత్వంతో బాధపడుతుండగా, నానమ్మ తాతయ్యలు అనారోగ్యంతో బాధపడడంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది నవీన్ ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నానమ్మ తెల్లవారు ఝామున లేచి చూసేసరికి నవీన్ దూలానికి వేలాడుతూ విగతజీవిగా ఉన్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై రఘుపతి రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలానికి చెందిన గౌడ విద్యార్థులు పదో తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలు నందగిరి దీప్తి,పల్లి రిత్విక లకు గురువారం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో అబ్బసాని శంకర్ గౌడ్ నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..వి ద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తీగల రవీందర్ గౌడ్,నందగిరి తిరుపతి గౌడ్,వెంగలి వెంకన్న గౌడ్,తాళ్ళపల్లి తిరుపతి గౌడ్, శ్రీకాంత్ గౌడ్,వెంగలి దేవయ్య గౌడ్,ముష్ఠం అంజయ్య గౌడ్,మెరుగు నందయ్య గౌడ్, జవ్వాజి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## 108అంబులెన్స్?లోనే ప్రసవం... తల్లీబిడ్డా క్షేమం..

**సూర్య గంభీరావుపేట**



పురిటి నొప్పులతో బాధపడుతున్న గోరంటాల గ్రామానికి చెందిన జిల్లా సరిత అనే మహిళ అంబులెన్స్?లో ఆసుపత్రికి వెళ్తుండగా మార్గమధ్యలో ప్రసవించింది. అంబులెన్స్?లోని వైద్య సిబ్బంది ఆమెకు పురుడు పోశారు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో జరిగింది. పురిటి నొప్పులతో బాధపడుతున్న 108 అంబులెన్స్ కి సమాచారం అందించగా సమాచార అందుకున్న సిబ్బంది ఈఎంటి సాయి కృష్ణ పైలట్ నాగరాజు అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ లో సులభ ప్రసవం ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డని హాస్పిటల్ లో చేర్చారు. తల్లి బిడ్డ సురక్షితంగా ఉన్నారు అని వైద్యులు తెలిపారు. ఓ నిరుపేద కుటుంబానికి చెందిన గర్భిణికి సులభ ప్రసవం చేసిన 108 సిబ్బందిని పలువురు అభినందించారు.

## కన్నాపూర్ ఆర్టీసీ కండక్టర్ గుండెపోటుతో మృతి

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామ నివాసుడు ఆర్టీసీ కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ కాల్వ శ్రీరాంపూర్ లో కారంపూడి శంకర్ బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు, అనంతరం మృతదేహంన్ని తన స్వగృహానికి శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి తీసుకు వచ్చినట్లు తెలిపారు.. వివరాలోకి వెళ్తే కాల్వ శ్రీరాంపూర్ మండల ఆర్టీసీ బస్సు కండక్టర్ కారంపూడి శంకర్ (57) లు అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో కండక్టర్ కు గుండెనొప్పి రావడంతో, పక్కన ఉన్న డ్రైవర్ అతన్ని ప్రభుత్వ ఆసుపత్రి తీసుకుపోయి చికిత్స చేయించుకొని తిరిగి వస్తున్న క్రమంలో, మళ్లీ అకస్మాత్తుగా మృత్తునికి గుండెపోటు రావడంతో ఆస్పత్రి ప్రాంగణంలోనే హఠాత్తుగా కుప్ప కూలిపోగా,మళ్ళీ చికిత్స కొరకు రాగా మృతుడు అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధరను చేసినట్లు తెలిపారు .అతనికి ఇద్దరు కూతుళ్ల ఉన్నారని వారి స్వగ్రామం కరీంనగర్ జిల్లా లోని శంకరపట్నం మండలం అని తెలియడంతో. మృతుడి భార్య కారంపూడి విజయ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని తన స్వగ్రామానికి తరలించినట్లు తెలిపారు గ్రామంలో శంకర్ మృతి పట్ల కాలనీలో విషాదఛాయలు చోటు చేసుకున్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయండి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష కలెక్టరేట్లో స్థల పరిశీలన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జూన్ రెండవ తేదీన ఆదివారం జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2 ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు కలెక్టరేట్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రసంగం ఉంటుందని పేర్కొన్నారు. ఈ వేడుకలకు హాజరయ్యేలా ప్రజాప్రతినిధులు, అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టాలని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం ఉంటుందని తెలిపారు. వారి కుటుంబాలకు సమాచారం అందించాలని చెప్పారు. జిల్లాలో గ్రామ పంచాయతీలు, మున్సిపల్, ఎంపీపీ, జడ్పీ కార్యాలయాలు, మండల, జిల్లా అధికారుల కార్యాలయాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని పేర్కొన్నారు. పోలీసు గౌరవ వందనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలు అట్టహాసంగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.

### కలెక్టరేట్లో స్థల పరిశీలన

రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణకు కలెక్టరేట్లో అనువైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



పరిశీలించారు. జెండా ఆవిష్కరణ, వేడుకలు, అతిథుల కోసం ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వేడుకల ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పవన్ కుమార్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, సూపరిండెంట్ కాళీ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## లారీ-డిసిఎం వ్యాన్ ఢీ...! వ్యక్తి మృతి

**- వేములవాడ డిఎస్పీ : నాగేంద్రచారి**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ అర్బన్ మండలం,నాంపల్లి గ్రామంలో లారీ-డిసిఎం వ్యాన్ ఢీ కొని ఒక వ్యక్తి మృతి చెందినట్లు వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి వెల్లడించారు. డిఎస్పీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి: గురువారం మధ్యాహ్నం 2:30 గం.ల సమయంలో లారీ డ్రైవర్ ఖమ్మం జిల్లా కు చెందిన బైరి శెట్టి నర్సింహారావు సిరిసిల్ల నుండి రామగుండం కు తన లారీ నెంబర్ %ూ 05 ఖూ% 6878 వేగంగా నడుపుకుంటూ రాంగ్ రూట్ లో వెళ్తూ నాంపెల్లి గుట్ట దగ్గర ఎదురుగా వస్తున్న డిసిఎం వాహనాన్ని బలంగా ఢీ కొనగా అందులో ఉన్న వ్యక్తి కి తీవ్ర గాయాలు కావటంతో హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని, అతని వివరాలు : సిరిసిల్ల పట్టణానికి చెందిన తాటిపల్లి బాపురెడ్డి (62)తాటిపల్లి అని తెలిసిందని తెలిపారు. సంఘటనా స్థలాన్ని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్,డిఎస్పీ నాగేంద్రచారి సందర్శించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## లైసెన్స్ దుకాణదారుల వద్దనే విత్తనాలని కొనుగోలు చేయాలి.

**సూర్య కోనరావుపేట**



విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ దుకాణాల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని ఏఈఓ హేమాజి సూచించారు. కోనరావుపేట మండలంలోని ధర్మారం లో గురువారం రైతులకుఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్ లో వేసే పంటలకు కొనుగోలు చేసే విత్తనాలను దుకాణాల నుంచి తప్పనిసరి గా బిల్లురశీదును తీసుకోవాలన్నారు. బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, తీసుకున్న బిల్ మీద విత్తన కంపెనీ పేరు,విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్ ఉండేలా చూసుకోవాలన్నారు.విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ,కాలం ముగిసిన తేదీ చూసుకోవాలని, గ్రామంలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు తమకు తెలపాలని సూచించారు. పక్క జిల్లా నుంచి, పక్క రాష్ట్రాలనుంచి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి, కమాన్పూర్, పాలకుర్తి మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రక్తదానం, అన్నదానం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మండల అధ్యక్షులు, నాయకులు కోలేటి మారుతి, టి.తిరుపతి, వై.రాజు, రోడ్డ బాపు, కిషన్ రెడ్డి, అరుకాల సతీష్, ముస్త్యాల శ్రీనివాస్, కాటం సత్యం, గంట వెంకట రమణ రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, జక్కుల దామోదర్ రావు, కండె పోశం, సూర సమ్మయ్య, వనం రామచందర్ రావు, తీగల సమ్మయ్య, గడప కృష్ణమూర్తి, బండారి సదానందం, కొప్పుల గణపతి, పబ్బతి రాధ, కొండు అంజన్న, ఉయ్యాల కుమారస్వామి, అడ్లూరి ప్రవీణ్, బంక్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య చందుర్తి**



చందుర్తి పోలీస్ స్టేషన్ ను గురువారం ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.మారుతున్న నేరాల నమూనాకు అనుగుణంగా గస్తీ, పేట్రోలింగ్ లను పెంచాలన్నారు. పోలీస్ స్టేషన్లలో క్రైమ్ పాట్రాన్స్, ఫంక్షనల్ వర్టీకాల్స్ పనితీరు పరిశీలించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ వేముకటేశ్వర్లు, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు

## నేడు ఐసీఎంలో ప్రోగ్రాం అడ్వైసరీ కమిటీ సమావేశం

**- వివరాలు వెల్లడించిన స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ యస్ఎల్ఎన్ శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



2024-25ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రములో ఉన్న సహకార సంస్థలలో మానవ వనరుల అభివృద్ధికీ అవసరమైన అవగాహనా,శిక్షణ కార్యక్రమాలను గుర్తించి వాటిని అమలు చేయటానికి సంస్థల వారీగా ప్రణాళికలు రూపొందించటానికి ప్రోగ్రామ్ అడ్వైసరీ కమిటీ సమావేశంను నెల 31న శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని స్టేట్కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సమావేశం తెలంగాణ రాష్ట్ర సహకార సంఘముల రిజిస్ట్రార్ హరిత ఐఏఎస్ అధ్యక్షత వహిస్తారని, సంస్థ డైరెక్టర్ కన్వీనర్ గా వ్యవహరిస్తారని,సమావేశానికి రాష్ట్రములోని వివిధ సహకార శాఖల ఆధిపతులు,సిబ్బంది పాల్గొనున్నారని డాక్టర్ యస్. ఎల్.ఎన్. టి. శ్రీనివాస్ వివరించారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్స్ , పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి పుట్టినరోజు సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ లోని స్థానిక వాసవి వృద్ధాశ్రమం లో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మతీన్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్, కాంగ్రెస్ నాయకులు సిరిపురం మనోజ్, పిట్టల హరికృష్ణ, బుర్ర స్వామి గౌడ్, కూన రాజుల అనిల్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావులి**

**సూర్య చందుర్తి**

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని యువత క్రీడల్లో రాణించాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు గురువారం చందుర్తి మండలం లోని మల్యాల గ్రామంలో జరిగిన క్రికెట్ ప్రీమియం లీగ్ సీజన్-1 ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించి మండల స్థాయి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాలన్నారు యువత చెడు అలవాటులకు బానిస కాకుండా క్రీడల్లో రాణించాలని క్రీడలతో మానసిక ఉల్లాసంతో పెంపొందుతుందన్నారు. అనంతరం గెలుపొందిన కోనరావుపేట జట్టుకు లక్ష్మీనరసింహరావు గారు విన్నర్ ప్రైజ్ మనీ గా 20వేల రూపాయలు కప్ ను అందజేశారు ద్వితీయ గా నిలిచిన మల్యాల జట్టుకు 10వేల రూపాయల ప్రైజ్ మనీ అందజేశారు. నెల రోజుల నుండి జరుగుతున్న ఈ టోర్నీ లో 45 జట్లు పాల్గొనగా విజేతగా కోనరావుపేట మండల జట్టురన్నరప్ గా మల్యాల జట్టు నిలిచిందని టోర్నీ నిర్వాహకులు ఈర్లపల్లి రాజు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టుకు ప్రోత్సాహక బహుమతులు అందించిన ఈర్లపల్లి రాజునుగట్టు లక్ష్మీనారాయణ ను లక్ష్మీనరసింహారావు గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, వైస్ ఎంపీపీ అబ్రహం ఎంపీటీసీ రమేష్ రావు, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సీనియర్ నాయకులు రమేష్ శ్రీనివాస్, కమలాకర్, రవి, కౌన్సిలర్ సిరిగిరి రామచంద్రంలు ఉన్నారు.

## తెలంగాణ పై సోయి లేని కేసీఆర్... కేటీఆర్

**- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే : అది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జయ జయహే తెలంగాణ గీతంపై బిఆర్ఎస్ వారు అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ఉద్యమ పేరిట అధికారంలోకి వచ్చిన కేసిఆర్ 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించి కనీసం రాష్ట్రానికి జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. నేడు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి జయ జయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటిస్తామంటే కేసీఆర్, కేటీఆర్ అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారన్నారని విమర్శించారు. తెలంగాణ గుండె తడి తెలిసిన అణగారిన వర్గానికి చెందిన అందెశ్రీ కి ఇస్తే బీఆర్ఎస్ వారు తట్టుకోలేకపోతున్నారని, గీతాన్ని ఎంఎం కీరవాణి కంపోజ్ చేస్తే అతన్ని ఆంధ్ర మూలాలున్న వారిగా కెసిఆర్ కేటీఆర్ ఇస్తున్నారని మరి ఆనాడు ఆంధ్ర కోడలు సమంతను తెలంగాణ చేనేత బ్రాండ్ అంబాసిడర్ గా, ఆంధ్ర అమ్మాయి మంచు లక్ష్మిని తెలంగాణ స్వచ్ఛభారత్ బ్రాండ్ అంబాసిడర్ గా, రాష్ట్రానికి సంబంధం లేని రకుల్ ప్రీత్ ని బాలిక విద్యకు బ్రాండ్ అంబాసిడర్ గా కేటీఆర్ నియమించినప్పుడు మీకు తెలంగాణ సోయి గుర్తుకు రాలేదా అని ఎద్దేవా చేశారు. యాదాద్రి ఆర్కిటెక్ట్ గా ఆంధ్ర సాయిని నియమించినప్పుడు మీ పౌరుషం ఎక్కడికి పోయిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజమెత్తారు.

## చొప్పదండిలో హై వే పై డివైడర్ ను ఢీ కొట్టిన లారీ : ఊడి పడ్డ క్యాబిన్, బాడీ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలో స్థానిక వరలక్ష్మి ఫంక్షన్ హాల్ వద్ద సలాక లోడ్ తో వెళ్తున్న లారీ నూతనంగా నిర్మిస్తున్న డివైడర్ను ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో లారీ క్యాబిన్, బాడీ రెండుగా ఊడి పడ్డాయి. కాగా డ్రైవర్, క్లినర్ లకు స్వల్ప గాయాలు అయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మంచిర్యాల వైపు నుండి సలాక లోడ్తో లారీ కరీంనగర్ వైపు వెళ్తుంది. అయితే చొప్పదండి లో నూతనంగా నిర్మిస్తున్న డివైడర్ ప్రారంభం వద్ద మున్సిపాలిటీ వారు గాని, కాంటాక్టర్ గాని ఎలాంటి సూచిక బోర్డు పెట్టక పోవడం తో డ్రైవర్ కు డివైడర్ ఉన్నట్టు ఏర్పడ ఢీ కొట్టినట్టు తెలిపారు. అతి వేగం తో ఢీ కొట్టగా క్యాబిన్, బాడీ ఊడి పడి పోయాయి. డ్రైవర్, క్లినర్ కు తీవ్ర గాయాలు కాగా పోలీస్ లు ఆసుపత్రి కి తరలించారు.పోలీస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. నూతనం గా నిర్మిస్తున్న డివైడర్ అసంపూర్తిగా పనులు నిలిపి వేయడం తో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ వారి నిర్లక్ష్యం తో నే ప్రమాదాలు జరుగుతు న్నాయని ఇప్పటి అయినా సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని, పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.